www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

మంగళవారం
2 సెప్టెంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 6 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## సెప్టెంబరు చివర్లో టాటా కేపిటల్ ఐపీఓ

బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ) టాటా కేపిటల్ తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ఈ నెలాఖర్లో ఉండనుంది. సెప్టెంబరు 22తో ప్రారంభమయ్యే వారంలో పబ్లిక్ ఇష్యూకు వచ్చేందుకు కంపెనీ సిద్ధమవుతోంది. ప్రతిపాదిత పబ్లిక్ ఇష్యూ ద్వారా టాటా కేపిటల్ 2 బిలియన్ డాలర్లను (సుమారు రూ.17,200 కోట్లు) సమీకరించాలని అనుకుంటోంది. పబ్లిక్ ఇష్యూ అనంతరం కంపెనీ షేర్లు సెప్టెంబరు 30 కల్లా ఎక్స్ఛేంజీల్లో నమోదుకావచ్చు. ఇష్యూలో భాగంగా మొత్తంగా 47.58 కోట్ల షేర్లను విక్రయించనుండగా.. ఇందులో తాజా షేర్ల విభాగంలో 21 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా 47.58 కోట్లను కంపెనీ జారీ చేయనుంది.

# వరద సహాయక చర్యల్లో వేగం పెంచండి

- తక్షణ సాయం రూ.10 కోట్లు
- తీవ్ర నష్టం వాటిల్లిన జిల్లాలకు వెంటనే ఇస్తాం
- సమగ్ర వివరాలతో రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలి
- కేంద్ర సాయం కోరేందుకు ఢిల్లీకి ఉప ముఖ్యమంత్రి బృందం
- ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్
- ఎస్డీఆర్ఎఫ్ నిధులను ఖర్చు చేయకపోవడంపై ఆగ్రహం



హైదరాబాద్

భారీ వర్షాలు, వరదలతో తీవ్ర నష్టం వాటిల్లిన జిల్లాల కలెక్టర్లకు తక్షణ ఉపశమనం కింద రూ.10 కోట్లు, సాధారణ నష్టం చోటుచేసుకున్న జిల్లాల కలెక్టర్లకు రూ.5 కోట్ల చొప్పున విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మున్ముందు అకాల వర్షాలు, వరదలు తరచూ సంభవించే ప్రమాదముందని... అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు అప్రమత్తంగా ఉండటంతోపాటు విపత్తుల సమయంలో తక్షణమే క్షేత్రస్థాయికి వెళ్లాలని ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో భారీ వర్షాలు, వరదలతో చోటుచేసుకున్న నష్టంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని, పరిహారాలను వెంటనే విడుదల చేయాలని సూచించారు. - మిగతా3లో



## రష్యా చమురు కొనుగోళ్లు నిబంధనల ఉల్లంఘన కాదు

- కేంద్ర పెట్రోలియం శాఖా మంత్రి హర్దీప్‌సింగ్ పూరి
- కొందరు విమర్శకులు రష్యా చమురుకు భారత్ లాండ్రోమ్యాట్‌గా మారిందని విమర్శిస్తున్నారు
- ప్రపంచ చమురుధరలను స్థిరకరించే యంత్రాంగంగా భారత్ పనీ చేస్తోంది
- ప్రస్తుతం న్యూదిల్లీ చమురు దిగుమతుల్లో రష్యా వాటా 37శాతంగా ఉంది



## భూదాన్ భూములు.. ఈడీ కీలక నిర్ణయం

హైదరాబాద్

తెలంగాణలో సంచలనం సృష్టించిన భూదాన్ భూముల వ్యవహారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తన దర్యాప్తును ముమ్మరం చేసింది. అందులోభాగంగా మహమ్మద్ మునావర్ ఖాన్, అతడి భార్య ఫైకా తహాఖాన్‌కు సంబంధించిన రూ. 4.80 కోట్లు విలువైన ఆస్తులను ఈడీ సోమవారం జప్తు చేసింది. బంజారాహిల్స్, శంషాబాద్, టోలిచౌక్‌లో ఉన్న వీరి ఆస్తులను జప్తు చేసింది. ప్రభుత్వ భూమిని అక్రమంగా విక్రయించడమే కాకుండా.. పత్రాలను వీరు ఫోర్జరీ చేసినట్లు గుర్తించింది. అలాగే మహమ్మద్ మునావర్ ఖాన్‌తోపాటు అతడిని సహకరించిన.. ప్రభుత్వ అధికారులపై సైతం మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో.. పోలీసులు కేసు నమోదు చేశారు. - మిగతా3లో



## 'సర్'పై నమ్మక లోపం వల్లే ఇంత పెద్ద అనిశ్చితి

- అభ్యర్థనలు, ఫిర్యాదులకు డెడ్‌లైన్ అనేది అవసరం లేదు
- ఓటర్ల ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించడానికి సీఈసీ విధించిన డెడ్‌లైన్ గడువు సెప్టెంబర్ 1 తేదీని పొడిగించాలి
- నామినేషన్ చివరి తేదీ వరకూ కూడా అభ్యంతరాలను స్వీకరిస్తాం

## త్వరలో హైడ్రోజన్ బాంబు పేలుస్తాం... మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారు



- 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సందర్భంగా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు
- యాత్రకు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చిందన్న రాహుల్ గాంధీ
- ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలతో సహా నిరూపించామన్న రాహుల్ గాంధీ

## తెలుగువాడికి అవకాశం వచ్చింది.. మద్దతివ్వండి



- ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రకటించాం
- "ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికకు అత్యంత ప్రాధాన్యత ఉంది
- రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలనే ఎజెండాతో ఎన్డీయే అభ్యర్థిని పెట్టింది

హైదరాబాద్

ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రకటించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఆలోచనను ఆయన గౌరవించారని చెప్పారు. హైదరాబాద్‌లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డితో కలిసి సీఎం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికకు అత్యంత ప్రాధాన్యత ఉంది. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు - మిగతా3లో



## అఫ్గాన్‌ను అన్ని రకాలుగా ఆదుకుంటాం

- ఈ విపత్తులో కుటుంబసభ్యులను, సన్నిహితులను కోల్పోయిన వారికి తగిన శక్తినివ్వాలి
- గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు
- రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రతతో అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది.

## హరీశ్ రావు, సంతోష్ నాపై కుట్రలు చేశారు




- కవిత సంచలన ఆరోపణలు
- వారిద్దరు తనపై ఎన్నో కుట్రలు చేశారన్న కవిత
- రేవంత్‌తో వారికి లోపాయికారి ఒప్పందం ఉందని ఆరోపణ
- కేసీఆర్‌కు అంటిన మరక వెనుక హరీశ్ రావు లేరా? అని ప్రశ్న

హైదరాబాద్

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ తనపై ఎన్నో కుట్రలు చేశారని, అయినప్పటికీ తాను నోరు మెదపలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. హరీశ్ రావు, సంతోష్ వెనుక రేవంత్ రెడ్డి ఉన్నారని సంచలన ఆరోపణలు చేశారు. వారి మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని ఆమె అన్నారు. అందుకే రేవంత్ రెడ్డి వారిద్దరిని ఏమీ అనడం లేదని అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, కాళేశ్వరంలో చిన్నభాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయిందని రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తండ్రి కేసీఆర్ - మిగతా3లో

## కవిత వ్యాఖ్యలతో అవినీతి జరిగిందనేది స్పష్టమైంది

- సీఎం రేవంత్‌పై కవిత చేసిన వ్యాఖ్యలను సరికాదు
- కుటుంబ గొడవల్ని తీసుకొచ్చి సీఎం రేవంత్‌పై రుద్దడం ఏంటి
- కాళేశ్వరంలో మామ కేసీఆర్ వాటా ఎంత..?, అల్లుడు హరీష్ రావు వాటా ఎంత? అనేది తేలాల్సి ఉంది.
- పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్




హైదరాబాద్

సీఎం కేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్‌రావులు కలిసి తన తండ్రి కేసీఆర్‌పై కుట్రలు చేస్తున్నారని ఎమ్మెల్యే కవిత చేసిన వ్యాఖ్యలను పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ ఖండించారు. సీఎం రేవంత్‌పై కవిత చేసిన వ్యాఖ్యలను సరికాదన్నారు. కుటుంబ గొడవల్ని తీసుకొచ్చి సీఎం రేవంత్‌పై రుద్దడం ఏంటని ప్రశ్నించారు. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు మహేష్ గౌడ్. ' సీఎం రేవంత్‌పై కవిత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నా. కవిత వ్యాఖ్యలతో కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని తేలిపోయింది. కాళేశ్వరంలో తప్పు చేసింది కేసీఆర్ లేదా హరీష్ రావా అనేది మాకు అనవసరం. వారి హయాంలో స్కామ్ జరిగిందనేది - మిగతా3లో

## షాంపూలు, హైబ్రిడ్ కార్లు, ఎలక్ట్రానిక్స్‌పై తగ్గనున్న జీఎస్టీ !

- షాంపూలు, హైబ్రిడ్ కార్లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్‌పై ట్యాక్స్‌ను తగ్గించనున్నారు
- టాల్కమ్ పౌడర్, టూత్‌పేస్ట్, షాంపూలపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించనున్నారు
- ఏసీలు, టీవీల్లాంటి ఎలక్ట్రానిక్ కన్స్యూమర్ ఉత్పత్తులపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించే అవకాశాలు





## అమెరికా సుంకాల వేళ.. దేశ చమురు దిగుమతుల్లో రష్యాదే అగ్రవాటా

- జులైలో భారత మొత్తం చమురు దిగుమతుల్లో 31.4 శాతం వాటాతో రష్యా అగ్రస్థానంలో నిలిచింది
- ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. మాస్కో రూ.31,775 కోట్ల మేర చమురు అమ్మకాలు నమోదు నమోదు

# వైయస్సార్ పార్టీలో హరీష్ కు అద్భుతమైన భవిష్యత్తు ఉంటుంది

జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి

**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** కొత్తపేట నియోజకవర్గం. పెనికేరు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి పదవి పొందిన ఆలమూరు మండలం పెనికేరుకు చెందిన కొండమంచిలి హరీష్ కుమార్ కు అద్భుతమైన రాజకీయ భవిష్యత్తు ఉంటుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు, కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పేర్కొన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన జగ్గిరడ్డిని ఆదివారం హరీష్ తన అనుచరులతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో హరీష్ పెద్ద ఎత్తున జగ్గిరెడ్డి ఇంటికి చేరుకుని కృతజ్ఞతలు చెప్పారు.ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ యువకుడైన హరీష్ రాజకీయాల్లో దూసుకెళ్తారన్నారు. పార్టీ కోసం ఆయన చేస్తున్న కృషికి చక్కటి భవిష్యత్ ఉంటుందని యువకులు రాజకీయాల్లోకి రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆలమూరు మండల అధ్యక్షులు తమ్మన శ్రీనివాస్, జొన్నాడ గ్రామం నుంచి తాడి నాగమోహన్ రెడ్డి,తాడి ఆదిత్య రెడ్డి,లంక కృష్ణ,పెనికేరు గ్రామం నుంచి జుత్తుగా శ్రీనివాస్,గుత్తుల జయరాజ్,జుత్తుగా వెంకటరావు, కుడుపూడి ధనుంజయ,గెద్దాడ చంద్రయ్య, కమ్మ సతీష్, మడికి గ్రామం నుంచి ఉంద్రాజ వరపు సుందరం విజయ,అయినవిల్లి అర్జున్, ఉంద్రాజవరపు ప్రసాద్ బాబు, రావులపాలెం నుంచి నేకూరి రాజేష్ కుమార్, వంగలపూడి బాబురావు, చదలవాడ మసేన్, చదలవాడ ఆనంద్, పాక శ్రీను, శామ్యూల్ ఆలమూరు నుంచి నాయుడు ప్రసాద్ ,చిర్రా శ్రీను, కపిలేశ్వరం పురం నుంచి పిప్పర సంపత్ రావు, గొల్లపల్లి కిరణ్ కుమార్, ప్రసాద్ ,విజయ్, పలివెల బాబి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఘనంగా స్వర్గీయ శ్రీ కుడిపూడి చిట్టబ్బాయి 77వ జయంతి వేడుకలు

అమలాపురంలో కుడుపూడి చిట్టబ్బాయి జయంతి వేడుకల్లో పాల్గొన్న అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి

**సామాన్య అస్త్రం కోనసీమ :** స్వర్గీయ కుడిపూడి చిట్టబ్బాయి 77వ జయంతి సందర్భంగా అమలాపురంలో జయంతి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి మరియు అమలాపురం పార్లమెంటరీ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి . ముందుగా అమలాపురం గడియార స్తంభం వద్ద ఉన్న కుడిపూడి చిట్టబ్బాయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ చిట్టబ్బాయి సామాజిక న్యాయం, ప్రజాసేవకు అంకితభావంతో జీవించేవారు అలాంటి మహానుభావుడి జయంతిని మనం ఘనంగా జరుపుకోవడం గర్వకారణం. ఈతరం యువతకి ఆయన జీవితం ఒక మార్గదర్శకంగా నిలుస్తుంది అని అన్నారు. అనంతరం కుడుపూడి చిట్టబ్బాయి ఇంటి వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు , ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ ,జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ , అమలాపురం కోఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్ , పి గన్నవరం కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు, అమలాపురం మున్సిపల్ చైర్మన్ రెడ్డి నాగేంద్రమణి, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అభిమానులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# బీసీలకు రిజర్వేషన్ల అమలు కై కాంగ్రెస్ చేస్తున్న కృషికి హాట్సాఫ్

:బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు

అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం పట్ల సర్వత్ర హర్షం

పార్టీల చిత్తశుద్ధిని బీసీలు గమనిస్తున్నారు

**సామాన్యుడి అస్త్ర రాజన్న సిరిసిల్ల :** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ను పెంచుతూ అసెంబ్లీ చేసిన ఏకగ్రీవ తీర్మానాన్ని గవర్నర్ ఆమోదించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు.సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో బీసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం తడక కమలాకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలనే కసి కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉండడం పట్ల ఆ ప్రభుత్వానికి ఆ పార్టీకి హాట్సాఫ్ చెబుతున్నట్లు పర్శ హన్మాండ్లు అన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయమై కొన్ని పార్టీలు గోడమీద పిల్లిలా వ్యవహరిస్తున్నాయని ఈ వ్యవహారం అంతా బీసీ సమాజం గమనిస్తుందని పర్శ హన్మాండ్లు అన్నారు, నిన్న అసెంబ్లీలో 2018 పంచాయతీరాజ్ చట్టానికి సవరణ చేస్తూ 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తూ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించడం పట్ల ఈ ప్రభుత్వానికి అదేవిధంగా అన్ని పార్టీలకు బీసీ సంక్షేమ సంఘం పక్షాన ధన్యవాదాలు తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లు అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ,సీతక్క కొండా సురేఖ లకు మా సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పర్శ హన్మాండ్లు తెలిపారు, బీసీ బిల్లు గవర్నర్ ఆమోదిస్తారని బిసి సమాజం ఆశిస్తున్నదని అన్ని రాజకీయ పార్టీలు కూడా సహకరించాలని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు విజ్ఞప్తి చేశారు,ఈ రిజర్వేషన్ల అంశం బీసీలకు నోటికి బుక్కలాగా దగ్గరగా వచ్చిందని దీన్ని ఎత్తగొట్టే ప్రయత్నం ఎవరు చేసినా సహించేది లేదన్నారు, ఆరు నూరైనా ఏది ఏమైనా 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగంలో సాధించి తీరుతామని పర్శ హన్మాండ్లు అన్నారు ,గతంలో బీసీలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ అమలు చేయకపోవడం వలన బీసీలు తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు, జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ అగ్రవర్ణాలకు రాజ్యాధికారము దక్కిందని ప్రస్తుతం రాజ్యాధికారం వాటా దక్కాల్సింది బీసీలకేనని బీసీల జనాభా 56% ఉన్నదని ఆ జనాభా ప్రకారము బీసీల వాట బీసీలకే దక్కాలని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు, 42 శాతం రిజర్వేషన్లు అంశాన్ని మేము రాజకీయం చేయదలచుకోలేదని వేచి చూసే ధోరణిలో ఉన్నామని ఇంకా నాన్చివేస్తే ఇంకా ఏదైనా రాజకీయ పార్టీలు అడ్డగిస్తే తెలంగాణ ఉద్యమాన్ని ఆదర్శంగా తీసుకొని అన్ని బీసీ కుల సంఘాలు, బీసీ సంఘాలు, బీసీ కులాలు, బీసీ విద్యార్థులు, బీసీ ఉద్యోగులు, బీసీ రాజకీయ నాయకులు, బీసీ మేధావులు, అందరితోని జేఏసీగా ఏర్పడి రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా బీసీ ఉద్యమ ఉద్యమం గా మార్చుతామని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్ ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు కంచర్ల రాజు సీనియర్ నాయకులు చొక్కి కైలాసం, కొడం రవీందర్, సామల తిరుపతి ,దండు శ్రీనివాస్ ,ఇల్లంతకుంట తిరుపతి, బూర ఆంజనేయులు తర్వాత పాల్గొన్నారు.




# పదవీ విరమణ పొందిన ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ ను ఘనంగా సన్మానించిన గజ్వేల్ ఏసిపి నరసింహులు

, ఇన్స్పెక్టర్లు రవికుమార్ ముత్యం రాజు

**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** గజ్వేల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ యాదగిరి రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు 61 సంవత్సరాలు వయస్సు పూర్తిచేసుకుని పదవి విరమణ చేయడం జరిగింది. ఈరోజు గజ్వేల్ పట్టణం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో విడ్కోల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన గజ్వేల్ ఏసిపి నరసింహులు పదవి విరమణ పొందిన ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విధులు నిర్వహించడం చాలా ముఖ్యమని తెలిపారు. ఇప్పటినుండి భార్య పిల్లలతో గడపాలని సూచించారు. విధి నిర్వహణలో అంకితభావంతో విధులు నిర్వహించి గజ్వేల్ ప్రజలలో మంచి పేరు సంపాదించుకున్నారని కొనియాడారు. పదవి విరమణ అనేది సహజం, విధి నిర్వహణలో చేసిన సేవలు ఎప్పుడూ గుర్తుండి పోవాలని తెలిపారు. మనం గర్వంగా చెప్పుకోవడానికి ఏదో ఒకటి తప్పకుండా డిపార్ట్మెంట్ తరపున ఉండాలని సూచించారు. ఆయురారోగ్యాలతో జీవనం సాగించాలని తెలిపారు. సమయం దొరికినప్పుడల్లా ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వాకింగ్ యోగా ఏదో ఒకటి చేస్తూ ఉండాలని తెలిపారు. ఈ రోజులలో ఆరోగ్యమే మహాభాగ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఇన్స్పెక్టర్లు రవికుమార్, ముత్యంరాజు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, ఎస్ఐ రఘుపతి, గజ్వేల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘనంగా సన్మానించి మెమొంటోను అందజేశారు.



## ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ......

విద్యాలయం పరిసరాలు పరిశుభ్రం చేయించాలని ఆదేశాలు

ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**సామాన్యుడి అస్త్రం రాజన్నసిరిసిల్ల:** ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే గదికి వెళ్లారు. ఆహార పదార్థాలు సిద్ధం చేస్తుండగా, పరిశీలించారు. అనంతరం 6 నుంచి 10 తరగతి గదుల్లోని విద్యార్థుల ను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధిస్తుండగా, పరిశీలించారు. 10 వ తరగతి విద్యార్థులకు ఫిజిక్స్ పాఠాలు బోదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడాతూ... ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అన్ని సబ్జెక్టుల పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని, రాయించాలని సాధన చేయించాలని సూచించారు. విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఆవరణ అంతా మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించాలని సూచించారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లును అమలు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి ప్రశంసనీయం

– పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోలవేణి నరేష్



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** రాహుల్ గాంధీ సూచన మేరకు భారతదేశంలోనే ఎక్కడ లేనటువంటి బీసీలకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల గణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యే విధముగా కృషిచేసి మంత్రివర్గ సహకారంతో అసెంబ్లీలో బిల్లు పాస్ చేయడం జరిగింది ఈ సందర్భంగా బీసీ ప్రజా సంఘం పెద్దపెల్లి జిల్లా రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు పోలవేణి నరేష్ బీసీల అభ్యున్నతికి కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు

## ఈరోజు, రేపు నిరసన కార్యక్రమాలకు పిలుపు



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** భద్రాద్రి జిల్లాలోని ఐదు నియోజకవర్గ కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు చేయవలసిందిగా పిలుపునిచ్చిన రేగా. కాళేశ్వరం మీద కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచే దుష్ప్రచారం చేస్తూ వచ్చింది. కాళేశ్వరం కట్టకుండా కేసులు వేశారు, అనేక ఆరోపణలు చేశారు. పీసీ ఘోష్ కమిషన్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులకు దిగుతుంది. వాస్తవాలు పరిశోధనకు లోబడి, చట్టానికి లోబడి ఉండాలి.. కానీ అవి అలా లేవు. కమిషన్ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడింది. సీబీఐ, ఈడీ లతో దేశ రాజకీయాల్లో అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి ఉన్నది. ఎన్నికలు వస్తున్నయ్ అంటే సిబిఐ, ఈడీ లతో దాడులు చేస్తున్నరు, రాజకీయ లబ్ది పొందుతున్నారు. అని మొన్ననే చెప్పి నిన్న కాళేశ్వరం కమిషన్ కేసును సిబిఐ కి అప్పజెప్పిండు దొంగ రేవంత్ రెడ్డి. అంటే.. సీబీఐ ని వాడుకొని కేసీఆర్ ను బద్నాం చేసి..కాళేశ్వరాన్ని విఫలయత్నంగా చూపించి.. ఆంధ్రా బనక చర్లకు లైన్ క్లియర్ చేసేందుకు మోడీ – రేవంత్ – చంద్రబాబు కలిసి పన్నిన దుష్ట పన్నాగమే ఇది అని తేలిపోయింది. మీరు సిబిఐకి ఇచ్చిన ఇంకా ఎటువంటి విచారణ కమిషన్లు వేసిన అదిరేది లేదు బెదిరేది లేదు. కావున ఈరోజు, రేపు అనగా 1, 2 తేదీలలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో నిరసన కార్యక్రమాలకు బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపునివ్వడం జరిగింది. కావున భద్రాద్రి జిల్లాలోని ఐదు నియోజకవర్గ కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు చేయవలసిందిగా పిలుపునిచారు రేగా. జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, టౌన్ పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, పిఏసిఎస్ అధ్యక్షులు,మాజీ సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, విద్యార్థి యువజన నాయకులు, ఎస్సి,ఎస్టి,బీసీ మైనార్టీ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ఉద్యమకారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ నిరసన కార్యక్రమాలకు తప్పక హాజరై, విజయవంతం చేయవలసిందిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపునిచ్చారు.

## పెగడపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం



**సామాన్యుడి అస్త్రం పెద్దపల్లి :** పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ పెగడపల్లి మండల అధ్యక్షుడు లోక.మల్లారెడ్డి ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి రాబోయే స్థానిక గ్రామాలలో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోవడానికి రాబోయే రోజుల్లో బి.ఆర్.ఎస్ పార్టీని బలోపేత చేయడానికి ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా పనిచేయాలని అధికారంలో ఉన్నపుడు కే.సీ.ఆర్ పరిపాలన, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రజానీకం రానున్న రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన రీతిలో ఓట్లతో సమాధానం చెప్తారని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు,పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి

**ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి తల్లిని అవహేళనగా మాట్లాడిన కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి - పంజాల అశోక్ గౌడ్**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల అధికార యాత్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా దర్భంగాలో జరిగిన దురదృష్టకర సంఘటన భారత ప్రధాని నరేంద్ర మోడీ తల్లి పైన అనుచిత వ్యాఖ్యలు,చేసిన రాహుల్ గాంధీ చిత్రపటాన్ని మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ అధ్వర్యంలో దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ లు మాట్లాడుతూ ఇటివల బీహార్ ఎన్నికల్లో అధికార యాత్ర లో భాగంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ తల్లి నీ అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడాడం హేయమైన చర్య అని ఓటు చోరి అనే దొంగా నాటకాన్ని ప్రజలు నమ్మకపోవడంతో మనోవేదనకు గురైన రాహుల్ గాంధీ పిచ్చి పిచ్చి గా మాట్లాడుతున్నడు అని భారతదేశంలో స్త్రీ మూర్తులను గౌరవిస్తామని స్త్రీలను పరాశక్తిగా చూస్తామని అలాంటి తల్లి ని చులకనగా మాట్లాడిన రాహుల్ గాంధీ పార్లమెంట్ సాక్షిగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగం సత్తయ్య , సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు బిజెపి సీనియర్ నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్, వాంజరి రాజు జిల్లా కౌన్సిల్ సభ్యులు మణే శేఖర్ ,మాజి కౌన్సిలర్ చంద్రబోస్, వెంకట్రాంరెడ్డి, కర్నాల శ్రీనివాస్, గణపతి మండల ప్రధాన కార్యదర్శిలు లు ఇప్ప స్వామి, బారు అరవింద్,మండల ఉపాధ్యక్షులు ప్రభాకర్, స్వామి, బిజెవైయం నాయకులు అనిల్ , గజ్వేల్ అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ ఆనంద్ గౌడ్,నాయకులు రామస్వామి, సత్యనారాయణ,మహేష్, అశోక్ ,నాగరాజు, బాబు ,నరేష్ తదితరులు పాల్గొన్నారు

# గజ్వేల్ అభివృద్ధిపై కేసీఆర్ పదేండ్లు గడ్డి పీకారా

**నిబంధనలు ఉల్లంఘించిన స్థలాలపై కేసులు వేసాం**

**స్టేలు, బెయిల్ లతో బిఆర్ఎస్ శ్రేణులను పక్కదారి పట్టిస్తున్న వంటేరు ప్రతాప్ రెడ్డీ**

**బిఆర్ఎస్ పార్టీ వంటేరు ప్రతాప్ రెడ్డి అక్రమాలకు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు**

**తగిన ఆధారాలు ఇస్తాం బిజెపి నేతలకు చిత్తశుద్ధి ఉంటే నిరూపించుకోవాలి**

**దమ్ముంటే ఫాహౌజ్ నుండి బయటకు లాక్కురండి**

**ప్రజల సొమ్ముతో రాజ భోగాలు అనుభవిస్తున్న కెసిఆర్**

**నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ నాయకులు మాటలు అర్థం చేసుకోవాలి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలిచిన వాళ్ళు చెప్పేది కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేయాలని కోరు కాబట్టి బి ఆర్ ఎస్ చిత్తులో ఓడించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని మనవి**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** బిఆర్ఎస్ పార్టీ నేత వంటేరు ప్రతాప్ రెడ్డి అక్రమాలతో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, అయితే రాజకీయ లబ్ధి కోసం బిజెపి నేతలు ఆయన అవినీతి, అక్రమాలను తమకు అంటగడుతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ విమర్శించారు. సోమవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి నేతలకు చిత్తశుద్ధి ఉంటే ఎంపీ రఘునందన్ రావు తో కేసులు వేయించాలని డిమాండ్ చేస్తూ, ప్రతాప్ రెడ్డి అక్రమాలపై తగిన ఆధారాలు ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ముఖ్యంగా ప్రజ్ఞాపూర్ ఊర చెరువు కాలువల కబ్జాతో పాటు, నిబంధనలు ఉల్లంఘించి వంటిమామిడి వద్ద కాల్వల ధ్వంసం, ప్రజ్ఞాపూర్ లోని జగదేవ్ పూర్ రోడ్డులో అక్రమ వెంచర్ ఏర్పాటు, ప్రభుత్వ స్థలాల కబ్జా, ఆర్ అండ్ ఆర్ కాలనీ అక్రమాలు తదితర వాటిపై ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే తూకుంట నర్సారెడ్డి నేతృత్వంలో కేసులు వేసినట్లు తెలిపారు. అయితే వాటిపై ప్రతాప్ రెడ్డి స్టేలు, బెయిల్ పొంది నియోజకవర్గ ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను పక్కదారి పట్టిస్తున్నట్లు ఎద్దేవా చేశారు. అంతేకాకుండా ప్రజల సొమ్మును అప్పనంగా పొందుతూ రాజ భోగాలు అనుభవిస్తున్న కేసీఆర్ గజ్వేల్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా ఇక్కడి ప్రజలు ఆయనను నమ్మి ఓటేసిన పాపానికి తగిన శిక్ష అనుభవిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే పదేళ్ల పాటు కమిషన్లు పొంది పనులు చేపట్టిన కేసీఆర్ వారికి బిల్లులు ఇవ్వకపోవడంతో మధ్యలోనే నిలిపివేసినట్లు చెప్పారు. గజ్వేల్ ఎమ్మెల్యేగా కెసిఆర్ కేబినెట్ ర్యాంకులో కొనసాగుతుండగా, ఆయన అసెంబ్లీకి వెళ్లకుండా, నిధులు అడగకుండా అసంపూర్తి పనులు ఎలా పూర్తవుతాయని నిలదీశారు. గజ్వేల్ అభివృద్ధిని సిద్దిపేట ఎమ్మెల్యేకు తాకట్టు పెట్టగా, ఈ అంశాన్ని నిలదీయాల్సిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బుద్ధి లేకుండా మాట్లాడుతున్నట్లు విమర్శించారు. కాగా స్థానిక బిఆర్ఎస్ పార్టీ నేతలు వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ ఫండ్, బీఫామ్ కోసమే ఆయనకు వంత పాడుతుండగా, గజ్వేల్ పట్టణ ప్రజలు వాస్తవాలు గ్రహించాలని అన్నారు. గజ్వేల్ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే తూకుంట నర్సారెడ్డి శక్తివంతన లేకుండా కృషి చేస్తూ, సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు వీలైనన్ని నిధులు సాధిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు మండల కాంగ్రెస్ పార్టీ బాధ్యులు సుఖేందర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్ణాకర్ రెడ్డి, వహీద్ ప్యాక్స్ డైరెక్టర్ బాల్ రెడ్డి, కొండపోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గుండు లక్ష్మణ్ నాయకులు కుంట్ల లక్ష్మారెడ్డి, జహీర్, గాడిపల్లి శీను, షహీద్, శివారెడ్డి, జంగం రమేష్ గౌడ్, జాంగిర్, కొండల్ రెడ్డి, జాకీర్, జూపల్లి లక్ష్మణ్, మల్లారెడ్డి, కొడకల బాలు, సబ్బని నరేష్, అరుణ్, శ్రావణ్

# కాళేశ్వరంపై ఇచ్చిన ఘోష్ కమిషన్ దొంగ కమిషన్ , ఫేక్ కమిషన్

**కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకి వరప్రదాయని**

**రేవంత్ రెడ్డికి పక్క రాష్ట్రాల ప్రజల మీద ఉన్న ప్రేమ తెలంగాణ ప్రజల మీద లేదు**

**రేవంత్ రెడ్డి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇద్దరు కలిసి కేసీఆర్ పై కుట్ర పన్నుతున్నారు**

**కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు తెలంగాణ అస్తిత్వంపై కుట్ర చేస్తున్నాయి**

**కెసిఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఓర్వలేక బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయి**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** గజ్వేల్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ కరీంనగర్ రాజీవ్ రహదారి ప్రజ్ఞాపూర్ పాతూర్ బ్రిడ్జి వద్ద కాళేశ్వరం ప్రాజెక్టుపై గోష్ వేసిన కమిషన్ ఫేక్ కమిషన్ అని దొంగ కమిషన్ అని కాళేశ్వరం పై దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరసన తెలుపుతూ సీఎం డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున రాజీవ్ రహదారిపై నిరసన తెలిపారు తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సాగునీరును ఇవ్వకుండా తెలంగాణ రాష్ట్ర ప్రాజెక్టుల నీటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తరలించడానికి చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మిత్రులు నరేంద్ర మోడీ బిజెపి కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నాయని తెలిపారు గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ కరీంనగర్ రాజీవ్ రహదారిపై కెసిఆర్ నిర్మించిన తెలంగాణ జీవనధార కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ దొంగ కమిషన్, కాళేశ్వరంపై దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరసన తెలుపుతూ సిఎం డౌన్ డౌన్ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం డౌన్ అంటూ పెద్ద ఎత్తున నిరసన తెలిపి బైఠాయించి ధర్నా చేయడం జరిగింది కిలోమీటర్ల మేర భారీగా నిలిచిపోయిన వాహనాలు రేవంత్ రెడ్డి దేశ ప్రధాని నరేంద్ర మోడీ లు కేసీఆర్ పై కుట్ర పన్నుతున్నారని అందులో భాగంగానే కాళేశ్వరం నివేదికను సిబిఐ కి అప్పగించే కుట్ర చేస్తున్నారని తెలిపారు దీనిని పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు యూరియా కొరతతో గ్రామాల్లో కాంగ్రెస్ బీజేపీ నేతలు తిరిగే పరిస్థితి లేదని తిరిగితే ప్రజలు తిరగబడుతున్నారని కెసిఆర్ పై కుట్రలు చేస్తే ఊరుకోబమని తెలంగాణ మరో ఉద్యమానికి సిద్ధంగా ఉందని వంటేరు ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరించారు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాక రోజుకో మాటతో, కమిషన్ల పేరిట కాళేశ్వరం పేరిట రాజకీయం చేస్తూ రాజకీయ గడుపుతూ కెసిఆర్ పై హరీష్ రావు పై కేటీఆర్ పై కాళేశ్వరంపై దుష్ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు కుమ్మక్కై తెలంగాణ ప్రాంత ప్రజలపై రైతాంగం పై కుట్రలు చేస్తూ కాళేశ్వరం పేరిట దొంగ నాటకాలు ఆడుతున్నాయని తెలిపారు తెలంగాణ ప్రాంత ప్రాజెక్టులను నీళ్లను ఆంధ్ర ప్రాంతానికి తరలించాలని గోదావరిపై కట్టిన కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేయాలని కుట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేస్తున్నారని తెలిపారు కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు కేసీఆర్ పై కాళేశ్వరంపై చేస్తున్న కుట్రలను ప్రజలతో కలిసి ఎండగడతామని కుట్రలను తిప్పికొడతామని అవసరమైతే తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ సారథ్యంలో ఏ విధంగా సాధించుకున్నామో మీ కుట్లను భగ్నం చేయడానికి మరో ఉద్యమానికి తెర లేపుతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని నరేంద్ర మోడీని హెచ్చరించారు తెలంగాణ రాష్ట్ర ప్రజలు పౌరుషంగల ప్రజలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు చాలా చైతన్యవంతమైన ప్రజలని అన్ని గమనిస్తున్నారని తెలిపారు కాంగ్రెస్ అసమర్థ పాలనల వలన తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి యూరియా కరువచ్చిందన్నారు, సక్రమంగా కరెంటు ఇవ్వడం లేదని, భారీ వర్షాలకు పంటలు నష్టం అయ్యాయని, అప్పులు చేసి రైతులు పంటలు వేసుకుని లబోదిబోమన్న నష్టపరిహారం ఇవ్వకుండా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేసి రైతాంగాన్ని పట్టించుకోకుండా ప్రజాధనాన్ని కొల్లగొడుతూ బీహార్లో ఎన్నికల ప్రచారాలలో తెలంగాణ ధనాన్ని ఖర్చు పెడుతున్నారని మండిపడ్డారు రేవంత్ రెడ్డికి పక్క రాష్ట్రాల ప్రజల మీద ఉన్న ప్రేమ తెలంగాణ రాష్ట్ర ప్రజల మీద లేదన్నారు రేవంత్ రెడ్డికి తెలంగాణ అభివృద్ధి మీద సోది లేదన్నారు కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు తెలంగాణ అస్తిత్వంపై కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు గోష్ కమిషన్ను సిబిఐ ను వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేస్తూ హెచ్చరించారు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ తన పరిపాలన హయాంలో ఎడారిగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కాళేశ్వరం లాంటి అనేక ప్రాజెక్టుల నిర్మాణం చేసి మండుటెండల్లో సైతం రైతాంగానికి సాగునీరు అందించి, 24 గంటల కరెంటు , సకాలంలో విత్తనాలు యూరియా సరఫరా చేయడం, రైతుబంధు, రైతు బీమా లాంటి సౌకర్యాలను కల్పించడం, లాంటి అనేక సంక్షేమ ఫలాలను తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి అవినీతి లేకుండా అందించి తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో అన్నం పెట్టే అన్నపూర్ణగా మార్చి తెలంగాణ రాష్ట్రాన్ని ధనిక రాష్ట్రంగా చేసిన ఘనత కేసీఆర్ ది అలాంటి మహాశక్తిపై మీ కుట్రలు సాగబోవు అని కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలకు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, వైస్ ఎంపీపీల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, నవాజ్ మీరా, నూనె కుమార్ యాదవ్, జడ్పిటిసిలు పంగ మల్లేశం, అనంతుల అశ్విని ప్రశాంత్ అర్జున్ గౌడ్, యూత్ వింగ్ నాయకుడు జుగర్ పాషా, ఎంపీపీలు రాగల సుగుణ దుర్గయ్య, పాండు గౌడ్, లతా రమేష్ గౌడ్, పురం నవనీత రవీందర్, రాష్ట్ర నాయకులు ఖాజా విరాసద్ అలీ, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ఎంపీపీలు జెడ్పిటిసిలు పిఎసిఎస్ చైర్మన్లు సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ఎంపిటిసిలపూర్ అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులు అనుబంధ సాయంకాల నాయకులు సర్పంచులు ఎంపిటిసిలు తదితరులున్నారు.

## పినపాక ఏజెన్సీ ఏరియాలోని అనుమతులు లేనీ టైలరింగ్, మగ్గం వర్క్స్ శిక్షణ కేంద్రాల్లో అధిక వసూళ్లు

**ఐటీడీఏ పీవో బి. రాహుల్ కి వినతిపత్రం అందజేసిన సామాజిక సేవకుడు కర్నే బాబురావు**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** పినపాక నియోజకవర్గం ఏజెన్సీ ఏరియాలోని అనుమతులు లేనీ టైలరింగ్, మగ్గం వర్క్స్ శిక్షణ కేంద్రాల్లో అధిక వసూళ్లు చేస్తూన్న అంశంపై ప్రభుత్వం దృష్టిపెట్టాలనీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ సోమవారం భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బారు లో పీవో బి.రాహుల్ కి వినతిపత్రం అందజేసినట్లు సామాజిక సేవకుడు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం ఏజెన్సీ ఏరియాలో అనుమతులు లేనటువంటి టైలరింగ్,మగ్గం వర్క్స్ శిక్షణ కేంద్రాలు ఇబ్బడి ముబ్బడిగా వెలిశాయనీ వీటిని పట్టించుకునే నాధుడు లేకపోవడంతో యజమానులు ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తూ ఒక పద్ధతి లేకుండా ఏ షాపు వారు ఆ షాపు అధిక ధరలు పెంచుకుంటూ సామాన్యుల నుండి ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారనీ ఆయన ఆరోపించారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలు వస్త్రాలు కుట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. దీనిపై ఆధారపడి జీవిస్తున్న టైలర్లు కూడా వీటి ధాటికి ఉపాధి కోల్పోయారన్నారు. ఏజెన్సీ ప్రాంతం కనుక గిరిజన చట్టాల నేపథ్యంలో అనుమతులు లేనటువంటి టైలరింగ్ మగ్గం వర్క్ షాపులపై తగు చర్యలు తీసుకోగలరని పిఓ బి.రాహుల్ ను కోరినట్లు బాబు తెలిపారు. భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో పిఓ ప్రత్యేక కృషితో గిరిజన సాంప్రదాయాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసిన సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ ఒక మొక్కను బహుకరించారు.

## భూములు త్యాగం చేసిన ప్రజలను విస్మరించిన బీటీపీఎస్ యాజమాన్యం

**ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రజావాణి లో సబ్ కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేశారు**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** మణుగూరు మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ భద్రాచలం సబ్ కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు. ఆమె మాట్లాడుతూ భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ స్థాపన సమయంలో భూములు కోల్పోయిన ప్రభావత గ్రామాల్లోని భూ నిర్వాసితులులో మొదటి గ్రామం చిక్కుడుగుంట గ్రామ ప్రజలు తమ భూములు, ఇళ్లు, ఆలయాలు, జీవనాధారాలు త్యాగం చేశారని, కానీ ఇప్పటికీ ప్రభుత్వం మరియు ప్లాంట్ యాజమాన్యం ఇచ్చిన హామీలు అమలు కాలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు**

తాగునీటి కొరత: బీటీపీఎస్ ఏర్పాటు చేసిన నీటి ట్యాంకు నిర్వీర్యమైపోయింది. ప్రజలు కలుషిత నీరు తాగి అనారోగ్యానికి గురవుతున్నారు. కాలుష్య సమస్యలు: ఫ్లై యాష్, దుమ్ము, ఉద్గారాల వల్ల గ్రామస్తులు శ్వాసకోశ వ్యాధులు, చర్మవ్యాధులు, పంటల నష్టం వంటి ఇబ్బందులు పడుతున్నారు. రోడ్ల దుస్థితి: మణుగూరు ఎటురునాగారం రహదారి, గ్రామ అంతర్గత రహదారులు దారుణంగా ఉన్నాయి. రోజువారీ ప్రయాణం ప్రాణహానికరంగా మారింది. మౌలిక వసతుల లోపం: వీధి దీపాలు పనిచేయకపోవడం, డ్రైనేజీ లేకపోవడం, చెత్త, దోమల సమస్యలు. ప్రజల త్యాగాల పట్ల నిర్లక్ష్యం: భూములు, దేవాలయాలు ఇచ్చిన ప్రజలకు బదులుగా అభివృద్ధి జరగలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల ప్రధాన డిమాండ్లు**

1.ప్రాజెక్ట్ ప్రారంభ సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి.
2.సిఎస్ఆర్ నిధులను పారదర్శకంగా వినియోగించి రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలి. 3.శుద్ధ తాగునీటి ప్లాంట్లు ఏర్పాటు చేసి, నిరంతర తాగునీటి సరఫరా కల్పించాలి. 4.ప్రతి నెలా ఉచిత వైద్య శిబిరాలు, శాశ్వత ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలి. 5.కాలుష్య నియంత్రణ చర్యలు కఠినంగా అమలు చేసి, కాలుష్య నియంత్రణ బోర్డు ద్వారా క్రమం తప్పకుండా తనిఖీలు జరగాలి. 6.మణుగూరు ఎటురునాగారం రహదారితో పాటు గ్రామ అంతర్గత రహదారులు తక్షణమే మెరుగుపరచాలి. 7.బాధిత కుటుంబాల యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంతో పాటు, నైపుణ్య అభివృద్ధి శిక్షణ అందించాలి. "గ్రామ ప్రజల త్యాగాలను విస్మరించి నిర్లక్ష్యం చేయడం అసహ్యం. కలెక్టర్, సబ్ కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని బీటీపీఎస్, ఆర్అండ్‌బీ శాఖ, కాలుష్య నియంత్రణ బోర్డును ఆదేశించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాం" అని పాల్వంచ దుర్గ డిమాండ్ చేశారు.

## గుండ్లగడ్డ కిష్టబావి గణపతి ఆలయం మహా అన్నప్రసాద కార్యక్రమానికి విచ్చేసిన డీసీపీ రాజమహేంద్ర నాయక్



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ పట్టణంలో గుండ్లగడ్డ కృష్ణభావి వద్ద ఉన్న గణపతి ఆలయం వద్ద జరుగుతున్న మహా అన్నప్రసాదం కార్యక్రమం ముఖ్య అతిథిగా డిసిపి రాజమహేంద్ర నాయక్ వేచేశారు శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజు అన్న ప్రసాదం చేయడం జరిగింది అన్నదాతలు, పోకల నర్సింహులు బాల లక్ష్మి వారి కుమారుడు వినయ్ కుమార్ కల్పన ఈ కార్యక్రమంలో గణపతి కార్యకర్తలు మాట్లాడుతూ గత 38 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులు చేయడం జరుగుతున్నది. గణపతి చాలా మహిమగల గణపయ్య కోరిన కోరికలు నెరవేర్చేవారు అని తెలిపారు. శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ. కార్యకర్తలు గుదినేని త్రియంబకేష్, ఆకుల నరేష్, చేల్లోజు నవీన్ కుమార్, దుబాయ్ శీను. గట్టు దామోదర్,గట్టు రమేష్, ప్రవీణ్ కుమార్, శివ కుమార్. లింగమూర్తి సంతోష్, శంకర్ ప్రసాద్.బాబురావు, సత్తయ్య, గోగీకర్ శివాజీ , సిరిమల్లె అనిల్, బొల్లం నరేష్ కట్కూరి రామకృష్ణ, మిట్టు తదితరులు పాల్గొన్నారు,

# ఏఐటియుసి ని విమర్శిస్తే సమస్యలు పరిష్కారం కావు.

- విమర్శల వల్ల యాజమాన్యం, ప్రభుత్వం లాభ పడుతుంది.
- ప్రాధాన్యత క్రమంలో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తున్నాం
- స్వంత ఇంటి పథకం, మారు పేర్ల సమస్య పరిష్కారం ప్రభుత్వ పరిధిలో ఉంది.
- గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు సీతారామయ్య, రాజ్ కుమార్ లు



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** సింగరేణి లో గుర్తింపు సంఘం ఏఐటియుసి ని విమర్శించడమే కొన్ని యూనియన్ లు పని పెట్టుకున్నాయని, ఏఐటియుసి ని విమర్శించడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని, సింగరేణి లో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయిందని దానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయకుండా పైరవీలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు పేర్కొన్నారు. సోమవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ సింగరేణి లో గత ఆరు సంవత్సరాలుగా కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని, గుర్తింపు సంఘం ఎన్నికలు పెట్టాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తే, ప్రతి పక్ష యూనియన్ లు యాజమాన్యం సంకలో సొచ్చి అడ్డు కున్న ఈ సంఘాలు కార్మికుల హక్కుల కోసం సంస్థ పరిరక్షణ కోసం కృషి ఏఐటియుసి ని విమర్శించే అర్హత లేదని వారు పేర్కొన్నారు. ఏఐటియుసి గెలిచిన తరువాత కార్మికుల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో యాజమాన్యం దృష్టికి తీసికెళ్ళి స్ట్రక్చర్ సమావేశాల్లో మాట్లాడి పరిష్కరించడం జరిగిందని అందులో కొన్నింటి పై సర్క్యులర్ లు జారీ చేశారని, కొన్ని కమీటీలు వేసి పరిష్కారం చేస్తామని చెప్పారని, ఇంకా కొన్ని ముఖ్యమైన సమస్యలు స్వంత ఇంటి పథకం, మారుపేర్లు, ఆదాయపు పన్ను, సింగరేణి లో కొత్త గనులు రావడం కోసం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉన్నందున వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం తో సంప్రదింపులు జరుపుతున్నామని వారు తెలిపారు. అదే విధంగా లాభాల్లో వాటా 35 శాతం ఇవ్వాలని యాజమాన్యం కు లేఖ రాయడం జరిగిందని, దానిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని యాజమాన్యం తెలిపిందని వారు తెలిపారు. గత పన్నెండు సంవత్సరాల పాటు టిబిజికేఎస్ గుర్తింపు సంఘం గా ఉంటే, కార్మికుల సమస్యలను పరిష్కారం కోసం జరిపే స్ట్రక్చర్ సమావేశాలు జరుపకుంటె ఏరోజు కూడా విమర్శలు చేయని కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి పై అనవసరపు విమర్శలు చేయడం పని పెట్టుకున్నాయని వారు పేర్కొన్నారు. కార్మికుల హక్కుల కోసం పని చేస్తున్న ఏఐటియుసి విమర్శలు చేయడం మానుకోవాలని వారు హితవు పలికారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు, నాయకులు సయ్యద్ సోహెల్, తాళ్లపెల్లి మల్లయ్య, ప్రీతం, పర్లపెల్లి రామస్వామి, బుర్ర భాస్కర్, సిరిసిల్ల మల్లేష్, ఆర్ రాజేశ్వరరావు ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులలో పెట్టిన దరఖాస్తులు, రైతులకు చెందిన భూ సమస్యలను కాలయాపన లేకుండా త్వరగా పరిష్కరించాలి

- గుట్టలు గుట్టలుగా దరఖాస్తులు అరకొరగా పరిస్కారమా ?
- అన్నం పెట్టె అన్నదాతలను అరి గోసపెట్టకండి
- జిల్లా అదనపు కలేక్టర్ గారిని కోరిన మద్దెల దినేష్



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ఏర్పాటు చేసిన రేవన్యూ సదస్సులో జిల్లాలో చాలా మంది రైతులు వివిధ రకాల భూ సమస్యల పరిష్కారం కోసం మీ సేవలలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సుల్లో, జిల్లా కేంద్రంలోని ప్రజా వాణి లో, మరియు స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయాలలో గత కొన్ని సంవత్సరాలుగా దరఖాస్తులు చేసుకున్న ఇప్పటి వరకు ఎలాంటి పరిష్కారం కావడంలేదని ఫైట్ ఫర్ బెటర్ సోసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ సోమవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలేక్టరేట్ ఛాంబర్ లోని ప్రజావావాణిలో అదనపు కలేక్టర్ వేణు ను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ భూసమస్యలు పరిష్కారం కోసం బాధితులు వారి కుటుంబ సభ్యులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ, జిల్లా కలెక్టర్, స్థానిక మండలాల తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూ ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా అనేక విధాలుగా నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం గొప్పగా ప్రచారం చేసి రైతంగం సమస్యలు పరిష్కరస్తామని గొప్పలు చెప్పడం జరిగిందని, గత ప్రభుత్వం ధరణి చట్టం వల్ల సరైన ఆప్షన్స్ లేక కబ్జా లో ఉన్న వారికి పట్టా పాస్ బుక్ లేక పోవడం, వారసులు మరణించిన వారి భూములను కూడా వారి కుటుంబ సభ్యుల పేర్ల పై క్రమబద్ధీకరణ చేయకపోవడం, భూమి ఎక్కువగా ఉంటే తక్కువగా, తక్కువగా ఉంటే ఎక్కువగా ఉండడం లాంటివి నమోదైనాయని, అలాగే గతంలో కొనుగోలు చేసిన భూములు పట్టా పాస్ బుక్ లలో అసైన్డ్ భూములని పడడం జరిగిందని, ఇలాంటివి భూ భారతి చట్టం ద్వారా అర్హులైన రైతులకు సవరణ చేస్తారునుకుంటే అధికారులు మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, దాని వల్ల రేవన్యూ సదస్సులు ఉపయోగం లేకుండా పోయిందని, అలాగే జిల్లాలో కొన్ని గ్రామాల్లో రాజకీయ నాయకుల, కొంతమంది రెవెన్యూ అధికారుల అండదండలతో బ్రతుకు తెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలస వచ్చిన వారి భూములను అక్రమంగా ఆర్ఓఆర్ చేయించుకొని రైతు బంధు తో పాటు ఇతర ప్రభుత్వ పథకాలను అక్రమంగా పొందుతూ వలస పోయిన వారికి అన్యాయం జరిగిందని, జిల్లాలో ఇంకా అనేక రకాల భూసమస్యల పరిష్కారానికి నోచుకోక బాధితులు ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూసమస్యలను సులభంగా పరిష్కారం చేయాలనే ఆలోచనతో మేధావులతో చర్చించి భూభారతి చట్టం ప్రవేశపెట్టి దాని ప్రకారం బాధితులు రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు చేసుకుని నెలలు గడిచినా ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ప్రభుత్వం ఏమో భారీగా ప్రచారం చేస్తూ జులై 31, లేదా ఆగస్టు 15 లోపు భూసమస్యల ను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, పరిష్కారం చేయలేదని దీని వల్ల భూసమస్యల బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. కావున జిల్లాలో ఉన్న ప్రతి భూసమస్యలను పరిష్కరించాలని, వాటి కోసం స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయాలని మీ ద్వారా వారికి న్యాయం చేయాలని కొరామని తెలిపారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడుతలలో 605 మండలాలో 10,889 రేవన్యూ సదస్సులు జరగ్గ 8,27,330 దరఖాస్తులు వచ్చాయాని సమాచారం, ఇందులో కేవలం 8.53 శాతం దరఖాస్తులనే అమోదించారని, ఇందులో ఆన్లైన్ లో నమోదు చేసిన దరఖాస్తులు 2.52 శాతమే ఉన్నాయని సమాచారం ఇక పెద్దపల్లి జిల్లాలో చూసుకుంటే వాటిని బట్టి అర్థం చేసుకోవచ్చన్నారు. అన్నం పెట్టె అన్నదాతలను అరిగోస పెట్టకుండా రైతుల సమస్యలను పరిష్కరించాలని దినేష్ ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు

- అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్ పై చర్యలు
- రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు
- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్ల పైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-09-2025 నుండి 01-10-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు.(భారతియ న్యాయ సంహిత) బీ ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్స్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-09-2025 నుండి 01-10-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1)నుండి మరియు 22 (2) 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఫాస్లి సెక్షన్ 30



పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-09-2025 ఉదయం 6:00 నుండి 01-10- 2025 ఉదయం 6 గంటల వరకు ఆమలు లో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాల సందర్భంగా ప్రారంభ సూచికగా సిపిఎం జెండా ఆవిష్కరణలు



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ. జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాల సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కార్యాలయం ఎసి రెడ్డి నగర్ బాణాపురం తాసిల్దార్ కార్యాలయం నెహ్రూ పార్క్ సంజయ్ నగర్ ధర్మకంచ అంబేద్కర్ నగర్ సెంటర్లలో సిపిఎం జండా ఆవిష్కరణలు ఎగరవేసి సాయుధ పోరాటంలో అమరులైన వీరులకు నివాళులు అర్పించడం జరిగింది సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం ఎట్టి చాకిరి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను యోధుల యాదిలో ఈ కార్యక్రమాలు వివిధ రూపాల్లో నిర్వహించడం జరుగుతుంది వీరుల త్యాగాల ఫలితంగా భూములు పంచడమే కాకుండా పేదవారికి స్వేచ్ఛ స్వాతంత్ర్యం అంటరానితనం పోవడం జరిగింది అన్నారు 4000 మంది ఈ పోరాటంలో అమరులైనరన్నారు ఈ పోరాటంతో సంబంధం లేని బిజెపి చరిత్రను వక్రీకరించి చెప్పడం కోసం ప్రయత్నం చేస్తుందని బిజెపి కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అహల్య రాపర్తి రాజు బోట్ల శేఖర్ సింగారపు రమేష్ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ పుత్కనూరి ఉపేందర్ భూక్య చందు నాయక్ ఎండి అజారుద్దీన్ బోడ నరేందర్ బిట్లగణేష్ పల్లెర్ల లలిత కళ్యాణం లింగం బాల్నేవెంకట మల్లయ్య బొట్ల శ్రావణ్ మంగ బీరయ్య వెంకటేష్ సుధాకర్ బండ సౌందర్య ఎండి మై బిల్లీ మహేందర్ వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు

## గణేష్ మండపం వద్ద విదేశీ వస్తువుల బహిష్కరణ

విదేశీ వస్తువులు వద్దు స్వదేశీ వస్తువులు ముద్దు



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ గణేష్ నవరాత్రుల పందిరి వద్ద అమెరికా భారతదేశం వస్తువులపై అధిక శాతం పన్నులు (వ్యాట్/టారిఫ్) విధించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పందిరి నిర్వాహకులు విదేశీ వస్తువులను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా పెప్సీ కోకాకోలా వంటి అమెరికా కూలింగ్ పానీయాలను వాడకూడదని, బదులుగా స్వదేశీ చెరుకు రసం, కొబ్బరి నీళు తాగుతూ ఇక్కడ పంటలు పండిస్తున్న రైతులకు అండగా నిలవాలని, రోడ్డు మీద చెరుకు రసం, కొబ్బరి నీళ్ళు వ్యాపారం చేసే చిన్న చిన్న వ్యాపారులను ఆదుకోవాలని ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమం చుంచు శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది పవన్, చారి, రాజేశ్వరి నీలవేణి రాణి రామా, రాజమణి, సుభద్ర అనురాధ లక్ష్మి, ఉమా, ప్రమీల, కామాక్షి తదితరులు ఇందులో పాల్గొని స్వదేశీ (భారత దేశం) ఉత్పత్తుల వినియోగానికి మద్దతు తెలిపారు గణేష్ నవరాత్రుల పందిరి వేదికగా జరిగిన ఈ బహిష్కరణ కార్యక్రమం ప్రజల్లో విశేష చైతన్యం కలిగించింది.

## సాగుకు సరిపడా యూరియా ఎరువులు సిద్ధం

రేక్ పాయింట్ కు చేరిన 1000 టన్నుల యూరియా

మరో రెండు రోజుల్లో... 1000 టన్నులు కేటాయింపు



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీల కృషి ఫలితంగా సిద్దిపేట జిల్లాకు 2వేల టన్నుల యూరియాను కేంద్రం కేటాయించిందని, ఇందులో భాగంగానే సోమవారం గజ్వేల్ రేక్ పాయింట్ కు 1000 టన్నుల యూరియా చేరిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు. అయితే యూరియా ఎరువులు పక్కదారి పట్టకుండా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి రైతులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అయితే యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలించకుండా, ప్రత్యేక నిఘా కొనసాగిస్తుండగా, ఇందుకు రైతులు సహకారం అందించాలని కోరారు. అవసరం ఉన్న మీరకే రైతులు యూరియాను కొనుగోలు చేయాలని సూచించారు. ఇక యూరియా పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని, ఎరువుల సమస్యను దృష్టిలో పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

## అధిక వర్షాల కారణంగా పొంగిపొర్లుతున్న వాగులు వంకలు..!



**సామాన్యుడు అస్త్రం వైరా :** జూలూరుపాడు మండల ప్రెస్ క్లబ్ సభ్యులు. మండలంలో విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గ్రామ గ్రామానికి వెళ్లి వరద పరిస్థితిని తెలుసుకొని అధికారులను అప్రమత్తం చేసిన జూలూరుపాడు ప్రెస్క్లబ్ సభ్యులు. అధిక వర్షాలు నెలకొన్న సందర్భంగా గ్రామ ప్రజలందరూ కూడా ఇళ్ల వద్దనే ఉండి అత్యవసరం అయితేనే తప్ప బయటకు రావద్దని చెప్పారు.ఒకవేళ బయటకు రావాలి అనుకుంటే పోలీసు వారి సహకారంతో ముందుకు నడవాలని సూచించారు. అదేవిధంగా అధిక వర్షాల కారణంగా నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్ని శుభ్రంగా ఉంచాలని,శుభ్రంగా ఉంచకపోతే అనారోగ్య పరిస్థితులు, డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ వంటి విషవ్యాధుల విస్తరణ ఎక్కువ అవుతుందని ప్రజలకు తెలియజేశారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ఎంత సంపాదించిన తినాలి అనుకుంటే ఆరోగ్యం ఉంటేనే సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వీరు నాయక్ మరియుకార్యదర్శి భూక్య రమేష్, గౌరవ సలహాదారుడు బి రమేష్,ధారావత్ రాము, గౌరవ అధ్యక్షులు వై సురేంద్ర, ప్రేమ్ కుమార్,సభ్యులు, వివిధ గ్రామాల సెక్రటరీలు, పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జనగాం జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపైన కలెక్టర్ కి వినత పత్రం మరియు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది




**సామాన్యుడి అస్త్రం జనగామ :** బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జనగాం జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపైన కలెక్టర్ కి వినత పత్రం మరియు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రం రెడ్డి రావడం జరిగింది ధర్నా ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు మంజూరు చేయాలని, సన్న వడ్ల కు 500బోనస్ ఇవ్వాలని,మహిళలకు 2500ఇస్తానని మోసం చేసి వాళ్ళ ఓట్ల తో అధికారం లోకి వచ్చి వాళ్ళను మర్చిపోయరు, అదేవిధంగా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని మోసం చేసింది, పింఛన్ లు 4000చేస్తానని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ఎన్నో హమిలు ఇచ్చింది అధికారం లోకి వచ్చి 20నెలలు ఐనప్పటికి ఇంకా ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తుంది తప్ప హామీలు నెరవేర్చలేదు కాబట్టి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని ప్రజలు బుస్థాపితం చేస్తారని కాంగ్రెస్ పార్టీ ని హెచ్చరిస్తూ జనగామ చౌరస్తా నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కి ప్రజల సమస్య ల పై వినతిపత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమం లో జనగామ జిల్లా మాజీ అధ్యక్షులు ఆరుట్ల దశమంత్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి ఉడుగుల రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి ఉమారాణి ,భాగాల నవీన్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, దేవరాయ్ ఎల్లయ్య గుజ్జుల నారాయణ జిల్లా కార్యదర్శిలు,చౌదరిపల్లి సతీష్ వాళ్ళలా వెంకట్ కేశపురం రవిరాజా వివిధ మండల అధ్యక్షులు,రమణ ఉదయ్ అనీల్ నాయకులు,పెద్దోజు జగదీష్ దూసరి శివకృష్ణ సురోజు హరిప్రసాద్ బింగి రమేష్ కార్యకర్తలు, మహిపాల్ ఎర్రనవీన్ రాఫతర్ సింగ్ చందు పాల్గొన్నారు

# బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కు ఏకగ్రీవంగా తీర్మానం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కు సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు

**బీసీ కుల జన గణన మండల కన్వీనర్ మరియు ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు మార్త రవీందర్.**



**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ :** తెలంగాణ శాసనసభ సమావేశాలలో బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టసభలో ఏకగ్రీవంగా శాసనసభ్యులు అందరు కలిసి తీర్మానం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఇప్పుడైనా బీసీలు ఎదగడానికి చట్టసభలలో మరియు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు అమలు చేయుటకు చిత్తశుద్ధితో అన్ని పార్టీలు అమలు చేయుటకై గవర్నర్కు కలవడానికి ఈరోజు వెళ్లి కలిసినందున వారందరికీ బీసీ మండల కులగనన కన్వీనర్ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు మార్త రవీందర్. ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అట్లాగే రేవంత్ రెడ్డి సర్కారు ప్రజలకు ఇచ్చిన హామీలలో ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ రేషన్ కార్డులు గాని మరియు రుణమాఫీ కానీ రైతు భరోసా గాని అట్లాగే మహిళలకు ఉచిత బస్సు గానీ 200 యూనిట్లు విద్యుత్తును తెల్ల రేషన్ కార్డు కలిగిన వారందరికీ మాఫీ చేస్తూ గ్యాస్ 500 కే సిలిండర్ ఇస్తూ ఇలా ఒక్కొక్కటి చెప్పుతూ పోతే కాంగ్రెస్ ప్రభుత్వం చాలా చేస్తూనే ఉంది ఇంకా చేసేది ఉన్నందున వాటిని కూడా సత్వరమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ కు గత పది సంవత్సరాలు నుండి కూడా రేషన్ కార్డులు ఇవ్వని గత ప్రభుత్వం ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగులకు రేషన్ కార్డులు ఇచ్చినందున అలాగే మరి ఆసరా పెన్షన్స్ కూడా ఇవ్వాలని అట్లాగే కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టినటువంటి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశం కూడా వెంటనే పరిశీలించి మరి తగు చర్యలు తీసుకొని ప్రభుత్వంలో విలీనం చేయవలసిందిగా విజ్ఞప్తి చేయుచున్నాను .

# ఆశా వర్కర్ల అక్రమ అరెస్టు

**సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** ఆశా వర్కర్ల తమ సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ నిర్వహిస్తుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లను ముందస్తు అరెస్టు చేయడం జరిగిందని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులను ఖండించడం జరిగింది తెలంగాణలోని ప్రజాపాలన ప్రభుత్వం ఆరు ప్రభుత్వ హామీలతో పాటు ఏడవ హామీ ప్రజాస్వామ్యం అంటూనే ఆశా వర్కర్లు చేస్తున్న ధర్నాలకు అనుమతి ఇవ్వకుండా ఒకరోజు ముందుగానే ఆశా వర్కర్లు మహిళలు అని చూడకుండా సెలవు రోజు కుటుంబ సభ్యులతో పిల్లలతో ఉంటున్న క్రమంలో అక్రమంగా తీసుకొచ్చి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం జరిగిందని అన్నారు. ఒక పక్కన ప్రజాస్వామ్యం ఉంటేనే రెండో పక్కన నిర్బంధం ప్రభుత్వం ప్రయోగిస్తుందని ఇది సరైన చర్య కాదని అన్నారు ప్రజా సమస్యలు చర్చించి పరిష్కరించకుండా నిర్బంధాలతో ఉద్యమాలను అణిచివేయలేరని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అసెంబ్లీ సాక్షి స్వేచ్ఛ అని చెబుతూ ఆచరణలో మాత్రం నియంతృత్వ చర్యలకు పూనుకుంటున్నారని అన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా ఆశ వర్కర్ తో చర్చలు జరిపి కనీస వేతనాలు రిటైర్మెంట్ బెనిఫిట్ పిఆర్సి బీమా సౌకర్యం అమలు చేయాలని డిమాండ్ చేశారు లేనిచో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు ఒక జీవనాధారం

**ప్రాజెక్టులు కట్టడమే పాపమా ? నీళ్లు ఇవ్వడమే నేరమా?**

**నీళ్లు తెచ్చిన వాళ్ల మీదనే నిందేలా ?**

**జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత**



**జగిత్యాల :** కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు ఒక జీవనాధారం అని ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అనిజిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత -సురేష్ అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు పైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సోమవారం బిఆర్ఎస్ పార్టీ జగిత్యాల, కోరుట్ల నియోజకవర్గం నాయకులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలం లోని రాజేశ్వరరావు పేట పంప్ హౌస్ వద్ద కాళేశ్వరం నీళ్లతో తెలంగాణ తల్లికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ మోసపూరిత ప్రభుత్వం, అబద్దాలకోరు ప్రభుత్వంలో ప్రజలను మోసం చేయడమే పనిగా పెట్టుకొని తెలంగాణ జాతిపిత అయిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని తిట్టడం కేసీఆర్ ని బద్నం చేయడం లక్ష్యంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు ఒక జీవనాధారం అని ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని అన్నారు.బిడు బారిన భూముల నేలను తడిపి సిరిల పంటలు పండుతున్నాయి అంటే అది కాళేశ్వరం ప్రాజెక్టు వల్లనే అని అన్నారు.ఏడ్చే రైతుల కన్నీళ్లు తుడిచిన ప్రాజెక్టు కాళేశ్వరం అని అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిన కేసీఆర్ ని ఏ విధంగా నైనా బదనం చేయాలని కాళేశ్వరం పిసి ఘోష్ కమిషన్ పేరిట అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ లో ఒక్క పిల్లర్ కుంగితేనే రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు.రాజుల కాలంలో యుద్ధాలు జరిగాయి దండయాత్రలు జరిగాయి రాజ్యాలు ఆక్రమించుకున్నారు సంపదను కొల్లగొట్టారు కానీ జలాశయాలను ధ్వంసం చేయ లేదు ప్రజాపాలనాన్ని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజరిక పాలన కంటే ఘోరంగా ఉందని అన్నారు.తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డి అని తెలంగాణ మళ్లీ ఆంధ్ర పెత్తందారుతనం చేయాలని చూస్తున్నాడు.ఆనాడు గోదావరి లో నెత్తురు పారుతే నేడు జల కళ సంతరించుకోవడం రేవంత్ రెడ్డి జీర్ణించుకోవడం లేదు అని అన్నారు.మూర్ఖపు ఆలోచనలు అన్నీ బంద్ చేసి ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి చేసి పాలనపై దృష్టిపెట్టాలని అన్నారు.తెలంగాణలో కెసిఆర్ ఆనవాళ్లు చెరిపేయడం ఎవరి తరాం కాదని అన్నారు.పార్టీలకు అతీతంగా రైతులందరూ కలిసి రేవంత్ రెడ్డికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వనికి త్వరలోనే తగిన బుద్ధి చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర రావు, సాయి రెడ్డి ,దారిశెట్టి రాజేష్, దశరథ్ రెడ్డి, జగన్ రావు, నగేష్, భాస్కర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ఆనంద్ రావు, బర్కం మల్లేష్, తెలు రాజు, సుమన్ గౌడ్, అనిల్, శ్రీధర్ రెడ్డి, రత్నాకర్ రావు, జక్కుల తిరుపతి, ఎల్లా రాజన్న, గంగారం చింత గంగాధర్, అనురాధ, సాయి, రిజ్వాన్ ,ప్రతాప్ ,సన్నిత్ రావు, గంగారెడ్డి, ప్రణయ్, బాలే చందు, వేణు మాధవ్, గాజుల శ్రీనివాస్, ఫాద్, నరేష్, చాంద్ రైతులు బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని పట్టణంలో బైక్ పై తిరుగుతూ గణేష్ మండపాలు సందర్శించిన ఏసిపి

**– ప్రశాంత వాతావరణంలో పండగల నిర్వహణ, ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శాంతిభద్రతలను కాపాడటమే ఈ సందర్శన ముఖ్య ఉద్దేశం గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్**



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** రామగుండం పోలీస్ కమీషనరేట్ గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తో కలిసి బైక్ పై తిరుగుతూ గణేష్ మండపాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లు, మండప నిర్వాహకులు తీసుకుంటున్న జాగ్రత్తల గురించి అడిగి తెలుసుకున్నారు. వినాయక చవితి వేడుకల, నవరాత్రులు అనంతరం శోభయాత్ర, నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, శాంతిభద్రతలను కాపాడటమే ఈ సందర్శన ముఖ్య ఉద్దేశ్యం అని ఏసీపీ అన్నారు. మండప నిర్వాహకులతో మాట్లాడి మండపాల వద్ద భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ఇతర జాగ్రత్తల గురించి తెలుసుకొని, ఇదేరీతిలో ఈరోజు నుండి నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీసు వారికి సహకరించాలని పోలీస్ అధికారుల పర్యవేక్షణలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నవరాత్రులు, నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ఏసీపీ మండప నిర్వాహకులకు సూచించారు. ఏసీపీ తో పాటు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు, సిబ్బంది ఈ పర్యటనలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించిన కొరస రమేష్.



**సామాన్యుడి అస్త్రం వైరా :** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో భాగంగా జూలూరుపాడు మండలం అనంతారం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద సెలెక్ట్ చేయడం జరిగింది. అందులో భాగంగా 85 మంది లబ్ధిదారులను అర్హులుగా ప్రకటించి అర్హత పత్రాలను అందజేశారు. ఇప్పటివరకు దాదాపుగా ప్రతి ఇల్లు కూడా స్లాబ్ లెవెల్ కి చేరుకున్నాయి దీనిలో భాగంగా ఈరోజు గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఇంటిని పరిశీలించిన కోర్స రమేష్,కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వం అని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవారికి న్యాయం చేకూర్తుంది అని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొరస రమేష్ తెలియజేశారు. కాబట్టి మునుముందు ఇంకా మంచి పనులు జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గ్రామ మండల స్థాయిలో అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తకు ఉంది అని తెలియజేశారు.

# ఆరు నెలలూ గా జీతాలు ఇవ్వడం లేదు మోడల్ స్కూల్ అవుట్సోర్సింగ్ సిబ్బంది కలెక్టర్ కు వినతి



**సామాన్యుడి అస్త్రం జనగామ :** తెలంగాణ మోడల్ స్కూల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు, పిడి, కంప్యూటర్ ఆపరేటర్స్ నైట్ వాచ్మెన్ అటెండర్స్ చిరు ఉద్యోగులుగా పని చేస్తున్నటువంటి వారికి గత ఆరు నెలలుగా జీతాలు రాకపోవడంతో జీవనోపాధి ఇబ్బందికరంగా ఉందని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత రోజులలో ధరలు పెరిగి ఇల్లు గడపాలంటే చాలా సమస్యలు ఉన్నాయి ఆరు నెలలుగా జీతాలు రాకపోవడంతో వారి కుటుంబాలు వారి జీవనోపాధి చాలా ప్రశ్నార్థంగా మారిందని వెంటనే ప్రభుత్వం దయ తలచి వారికి రావాల్సిన జీతభత్యాలను వెంటనే విడుదల చేసి వారిని ఆదుకోవాలని కోరారు

# సెప్టెంబర్ 3న భద్రాద్రి జిల్లాలో భారీ బహిరంగ సభ

**ముఖ్యఅతిథిగా పాల్గొనున్న సీఎం రేవంత్ రెడ్డి**

**పెద్ద ఎత్తున కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలి**

**పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం, చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో సెప్టెంబర్ 3న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి పినపాక నియోజకవర్గంలోని కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అందరూ, మండల ప్రెసిడెంట్లు, టౌన్ ప్రెసిడెంట్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ఐఎన్టియుసి,ఎన్ఎస్యుఐ మరియు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అందరూ ఏకతాటిపైకి వచ్చి ముఖ్యమంత్రి బహిరంగ సభను జయప్రదం చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

# వరద సహాయక చర్యల్లో వేగం పెంచండి

-మొదటిపేజీ తరువాయి

**కేంద్రం నుంచి పరిహారం అందకపోవడంపై ఆరా**

రాష్ట్రంలో గతేడాది సంభవించిన వరదలతో కలిగిన నష్టాలకు సంబంధించి కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై సీఎం ఆరా తీశారు. గతేడాదితోపాటు ప్రస్తుతం వివిధ శాఖల పరిధిలో వాటిల్లిన నష్టాలపై వేర్వేరు నివేదికలను 2 రోజుల్లోగా సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ రెండు నివేదికలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని బృందం ఈ నెల 4న దిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులకు అందజేస్తుందని తెలిపారు. ఎస్డీఆర్ఎఫ్ నిధులను నిబంధనల ప్రకారం ఖర్చు చేయడంలో అధికారులు అలసత్వం చూపడంపై సీఎం ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్ని శాఖలు ఈ నిధులను సక్రమంగా వినియోగించాలని, సకాలంలో వినియోగ పత్రాల(యూసీ)ని సమర్పించాలని స్పష్టంచేశారు.

**నీటి వినియోగదారుల సంఘాలపై...**

వరదలతో రాష్ట్రవ్యాప్తంగా 257 చెరువులు, కుంటలకు గండ్లు పడ్డాయని అధికారులు వెల్లడించా... “చిన్న నీటిపారుదల విభాగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆర్ఆర్ఆర్, ప్రధానమంత్రి కృషి సించాయి యోజన, ఇతర కేంద్ర ప్రాయోజిత పథకాలను వినియోగించుకుని వాటి పునరుద్ధరణ చేపట్టాలి. గతంలో చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు, డిస్ట్రిబ్యూటరీల వారీగా నీటి వినియోగదారుల సంఘాలుండేవి. వాటికి సంబంధించిన నిబంధనలు పరిశీలించాలి. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఒక సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత పరిస్థితులకు తగ్గట్లు నూతన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలి. దానిపై మంత్రివర్గంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటాం” అని సీఎం పేర్కొన్నారు.

ప్రాథమిక అంచనా ప్రకారం 82 మండలాల్లో 2.36 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖాధికారులు తెలపగా... వెంటనే నివేదిక ఇవ్వాలన్నారు.

నీట మునిగిన సబ్‌స్టేషన్ల స్థానంలో నూతన కేంద్రాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్‌మిత్తల్‌ను ఆదేశించారు.

చెంగిచెర్ల, జియాగూడ, అంబర్‌పేటలలోని జంతు వధశాలల్లో హలాల్, జట్కా సక్రమంగా జరిగేలా చూడాలని, మాంసం విక్రేతలు నిబంధనలు పాటించేలా అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణ ఉండాలని స్పష్టంచేశారు.

పురపాలక, పంచాయతీరాజ్, జీహెచ్ఎంసీ పరిధిలోని వీధి దీపాల నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్షించి పరిష్కారాలతో రావాలని సీఎస్ రామకృష్ణారావుకు సూచించారు.

కొత్త వైద్య, నర్సింగ్ కళాశాలలు, ఆస్పత్రుల భవనాల పనుల్లో వేగం పెంచాలని, వాటి ప్రారంభానికి తేదీలు నిర్ణయించాలని ఆ శాఖ కార్యదర్శి క్రిస్టినాకు ఆదేశాలిచ్చారు.

ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందికి మెరుగైన శిక్షణ

ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది ఇటీవలి వరదల సమయంలో 42 ఆపరేషన్లలో 217 మందిని రక్షించడంపై సీఎం సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ సిబ్బందికి మరింత మెరుగైన శిక్షణ, నైపుణ్యాలు అందేలా చూడాలని రాష్ట్ర అగ్నిమాపక, విపత్తు స్పందన, పౌర సహాయక విభాగం డీజీ నాగిరెడ్డికి సూచించారు. సమీక్షలో మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# భూదాన్ భూములు.. ఈడీ కీలక నిర్ణయం

-మొదటిపేజీ తరువాయి

నాగారవం సర్వే నెంబర్ 181లో భూదాన్ భూమిని ఖాదర్ ఉనిస్సా రెవిన్యూ రికార్డులు మార్చినట్లు ఇప్పటికే గుర్తించారు. ఈ రెవెన్యూ రికార్డులు మార్చిన భూమిని మోసపూరితంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు విక్రయించినట్లు ఈడీ తన దర్యాప్తులో గుర్తించింది. ఇక మనీలాండరింగ్ కింద వీరిపై ఇప్పటికే ఈడీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే.

**ఇంతకీ ఏం జరిగిందంటే..**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని నాగారంలోని 181, 182 సర్వే నెంబర్‌లో సుమారు 103 ఎకరాలు భూదాన్ భూమి ఉంది. ఈ భూమిపై గత కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. అందులో సుమారు 50 ఎకరాల భూమి అన్యాక్రాంతం అయినట్లు సమాచారం. ఈ 50 ఎకరాల భూమి ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడంతో.. వారు అందులో ప్లాట్లుగా విభజించి.. విక్రయాలు చేపట్టారు. అయితే ఈ అంశం కోర్టు పరిధిలో ఉంది. దీంతో ఈ భూములకు సంబంధించి లావాదేవీలపై కోర్టు స్టే విధించింది. ఇక ఈ అంశంలో పెద్ద మొత్తంలో నగదు చేతులు మారినట్లు.. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన ఈడీ అధికారులు గుర్తించారు. ఆ క్రమంలో భూదాన్ భూమి వ్యవహారంలోనే గతంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా పని చేసిన అమయ్ కుమార్‌కు ఈడీ అధికారులు నోటీసులు జారీ చేసి పలు మార్లు విచారించింది. అలాగే అప్పటి ఎమ్మెల్యేలకు సైతం నోటీసులు ఇచ్చి వారిని కూడా ఈడీ విచారించింది. భూదాన్ భూముల్లో ఎవరెవరైతే ప్లాట్లు కొనుగోలు చేశారో.. వాటిని రియల్ ఎస్టేట్ కంపెనీలకు విక్రయించారో, వారిపై ఈడీ అధికారులు దృష్టి సారించారు. అందులోభాగంగా ఈ ఏడాది ఏప్రిల్‌లో పాతబస్తీలో ముమ్మర సోదాలు నిర్వహించారు. ప్రధానంగా పాతబస్తీలోని మునావర్ ఖాన్, ఖదీర్ ఉన్నిసా, సర్ఫాన్ నివాసాల్లో సోదాలు చేపట్టిన విషయం విదితమే. ఈ కేసులో ఖదీర్ ఉన్నీసా పాత్ర చాలా కీలకమని



గుర్తించినట్లు తెలుస్తోంది. ఖదీర్ ఉన్నీసా తండ్రి ఈ 50 ఎకరాల భూమిని గతంలో భూదాన్ బోర్డుకు దానంగా ఇచ్చారు. 2021లో ఈ ఖదీర్ ఉన్నీసా తన తండ్రికి వారసురాలు తానే అంటూ వచ్చి 50 ఎకరాలు తనకు బదిలీ చేయాలంటూ అర్జీ పెట్టుకుంది. ఆ వెంటనే ఆగమేఘాల మీద రెవెన్యూ అధికారులు 50 ఎకరాల భూమిని ఖదీర్ ఉన్నీసా పేరు మీద రిజిస్టర్ చేశారు. ఆ సమయంలో జిల్లా కలెక్టర్‌గా అమయ్ కుమార్‌తో పాటు కిందస్థాయి సిబ్బంది కూడా హడావుడిగా.. ఎలాంటి విచారణ జరుపకుండా ఈ 50 ఎకరాల భూమిని ఖదీర్ ఉన్నిసా పేరు మీద బదిలీ చేశారు. ఈ విషయాన్ని ఈడీ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఖదీర్ ఉన్నిసాతో పాటు మరికొంత మంది 50 ఎకరాల భూమిని ప్లాట్లుగా విభజించి చాలా మందికి విక్రయించిన సంగతి తెలిసిందే. అయితే ఈ భూములు కొనుగోలు చేసిన వారిలో.. ప్రజాప్రతినిధులు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు ఉన్నారని తెలుస్తోంది. అయితే నాగారం, మహేశ్వరం ప్రాంతాల్లో భూముల రేట్లు భారీగా ఉన్నాయి. మరో వైపు భూదాన్‌కు సంబంధించి భూములు క్రయ విక్రయాలు చేసేందుకు అవకాశం ఉండదు. ఈ క్రమంలో ఖదీర్ ఉన్నిసాకు త్వరిత గతిన భూమిని రిజిస్ట్రేషన్ చేయడం వెనక కారణాలేంటి అనే దానిపై ఇప్పటికే అధికారులు పలు మార్లు విచారణ జరిపి.. అప్పటి కలెక్టర్ అమయ్ కుమార్‌తో పాటు మిగిలిన వారి వద్ద స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. ప్రస్తుతం ఇప్పుడు ఎవరైతే ప్లాట్లు విక్రయించారో, ఎవరైతే భూములు కొనుగోలు చేశారో వారి ఇళ్లను టార్గెట్ చేసుకుని సోదాలు కొనసాగించిన విషయం విదితమే.

# కోర్టు మెట్లెక్కిన కార్పొరేషన్

**ఖమ్మం :** ఓభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కార్పొరేషన్ వివాదం కోర్టు మెట్లె క్కింది. గిరిజన చట్టాలను, రాజ్యాంగాన్ని అతిక్రమించి ఏకపక్షంగా పాల్వంచ మున్సిపా లిటీ, కొత్తగూడెం మున్సిపాలిటీ, సుజాతనగర్ మండలంలోని 7పంచాయతీలను విలీ నం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగూడెం ము న్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ జీవో జారీ చేశారుదీంతో సమస్యలు సందేహాలు తీర్చకుండా కార్పొరేషన్ ఏర్పాటు పై ఉత్కం ఠ నెలకొంది. ఒకవైపు గత 25 సంవత్సరాలుగా ఏజెన్సీ వివాదంతో పాల్వంచ మున్సి పాలిటీకి ఎన్నికలు నిలిచిపోయాయి. మరోవై పు పూర్తిస్థాయిలో అర్బన్ స్వభావం రానే సుజాతనగర్ మండలాన్ని కార్పొరేషన్ లో కలపడం, ఆ ప్రాంత ప్రజలపై పన్నుల భా రం మోపడమే తప్ప మరొకటి కాదని రాజకీయ విశ్లేషకులు వాదించారు.భౌగోళికంగా చూస్తే పాల్వంచ పట్టణాన్ని ఆనుకొని ఉన్న కేశం పెట్రోల్ బంకు నుంచి కొత్తగూడెంలోని మొర్రేడు బ్రిడ్జి వరకు లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలో ఇరువైపులా రిజర్వ్‌ఫారెస్ట్ ఉండ టం. ఆ ప్రాంతమంతా ఏజెన్సీ పరిధిలో ఉంది. ఆ తర్వాత కొత్తగూడెం మొర్రేడు బ్రిడ్జి అవతలి వైపు నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు కొత్తగూడెం మున్సిపాలిటీగా, పోస్ట్ ఆఫీస్ సెంట ర్ దాటిన తర్వాత చుంచుపల్లి మండ లం ప్రారంభమవుతుంది.ఆ తర్వాత సుజాతనగర్ మండలం లోని సుజాతనగర్ లక్ష్మీదేవి పల్లి మంగపేట తదితర ఏడు పం చాయతీలతో కార్పొరేషన్ ఏర్పాటు కావడం ఏజెన్సీ చట్టాలు అడ్డంకుగా ఉంటాయని నిపుణులు హెచ్చరించారు. వివా దం కోర్టుకు చేరితే పాల్వంచ ము న్సిపాలిటీకి ఎన్నికలు ఎలా దూరమయ్యాయి, కొత్తగూడెం మున్సిపాలిటీకి అదే పరిస్థితి ఉత్పన్నమవుతుందని అభిప్రా యం వ్యక్తం చేశారు.అనుకున్న ప్రకారమే గిరిజన సంఘాల ద్వారా వ్యవహారం కోర్టు కు చేరుతుందని భావించిన తరుణంలో తా జాగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ గా



మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయటం చట్ట విరుద్ధమని, తక్షణమే నిలిపివేయాలంటూ పాల్వంచకు చెందిన ప్ర ముఖ న్యాయవాది సామాజిక కార్యకర్త జె శివరాం ప్రసాద్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు.కొత్తగూడెం కార్పొరేషన్ లో ప్రధానంగా గిరిజన, గ్రామీణ ప్రాంతాల చేర్చుడంతో స్థానిక గ్రామస్తులు రాజ్యాంగ, జీవనోపాధి హక్కులను కోల్పోతారని పేర్కొన్నారు. విలీనం రా జ్యాంగ ఉల్లంఘన, చట్ట విరుద్ధం ఏకపక్షం అన్నారు. 74వ రాజ్యాంగ సవరణ వర్తించని షెడ్యూల్ ప్రాంతాలు కూడా వినేయంలో ఉన్నాయని వివరించారు. రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ పంచాయతీ చట్టం 1996 తో పాటు గిరిజనుల హక్కులను పరిరక్షించే అనేక సుప్రీంకోర్టు తీర్పులను ఉల్లంఘిస్తుందని వాదించారు.విలీనం ముందు గ్రామ సభలతో ముందస్తు సంప్రదింపులు నిర్వహించలేదని ప్రజల అభ్యంతరాలను కోరలే దని సహజ న్యాయ సూత్రాలను ఉల్లంఘించారని కోర్టుకు నివేదించారు. రిజిస్ట్రీ లేవ నెత్తిన అభ్యంతరాలను తోసిపుచ్చుతూ పి ల్కు నెంబర్ కేటాయించాలని ఆదేశించారు. దీంతో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ వివాదం కోర్టు పరిధిలో చేరింది. ఫలితంగా పాల్వంచతో పాటు కొత్తగూడ మున్సిపాలిటీకి, సుజాతనగర్ మండలంలోని ఏడు పంచాయతీలకు ఎన్నికలు దూరమయ్యే ప్రమాదం పొంచి ఉంది.ఈ అంశాన్ని విజ య క్రాంతి ఆనాడే వెలుగులోకి తెచ్చింది.

## హరీశ్ రావు, సంతోష్ నాపై కుట్రలు చేశారు

-మొదటిపేజీ తరువాయి

పక్కనున్న కొందరు చేసిన పని వల్లే ఆయనకు చెడ్డపేరు వచ్చిందని, అందులో ఐదేళ్ల పాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీశ్ రావు పాత్ర లేదా? అని ప్రశ్నించారు. సంతోష్, హరీశ్ రావు, మేఘా ఇంజినీరింగ్ వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందని ఆమె అన్నారు. ఈరోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నానని అన్నారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏంటి, లేకపోతే ఏంటి అని ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇది తన తండ్రి పరువుకు సంబంధించిన విషయమని ఆమె అన్నారు. తన లేఖ గతంలో బయటకు వచ్చినప్పటికీ తాను ఎవరి పేర్లనూ బయటపెట్టలేదని తెలిపారు. కేసీఆర్ జనం కోసం పనిచేస్తే అవతలి వాళ్లు ఆస్తుల పెంపు కోసం పనిచేశారని ఆరోపించారు. కేసీఆర్ హిమాలయ పర్వతం లాంటి వారని కవిత అన్నారు. నాకు పెళ్లి చేసేందుకు కూడా మా నాన్న ఇబ్బంది పడ్డారు... అలాంటి దేవుడి లాంటి వ్యక్తిపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశించడం బాధగా ఉందని అన్నారు. కేసీఆర్‌ను నిన్న అన్ని మాటలు అంటుంటే ఒక్కరు కూడా నోరు విప్పకపోవడం ఏమిటని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై బిల్లు పెడతారు కానీ సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఎందుకు పోరాడటం లేదని ప్రశ్నించారు. బీహార్ కోసం తెలంగాణ బీసీ బిడ్డలను బలి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీబీఐ కాదు.. ఇంకే విచారణ జరిపినా కేసీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## త్వరలో హైడ్రోజన్ బాంబు పేలుస్తాం...

## మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారు

ఓట్ల చోరీ విషయంలో ఇటీవల అణుబాంబు పేల్చామని, త్వరలో మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారని వ్యాఖ్యానించారు. ‘ఓటర్ అధికార్ యాత్ర’ ముగింపు సందర్భంగా పాట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని దెబ్బతీస్తామంటే బీజేపీని అనుమతించేది లేదని అన్నారు. అందుకే ఈ యాత్రను నిర్వహించామని, ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చిందని అన్నారు. మహారాష్ట్ర, కర్ణాటకలలో ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలతో సహా నిరూపించామని వెల్లడించారు. ఓట్ల చోరీ అంటే హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంలో త్వరలో హైడ్రోజన్ బాంబును పేల్చుతామని ఆయన అన్నారు.

## తెలుగువాడికి అవకాశం వచ్చింది.. మద్దతివ్వండి

-మొదటిపేజీ తరువాయి

చేయాలనే ఎజెండాతో ఎన్డీయే అభ్యర్థిని పెట్టింది. రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఇండియా కూటమి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని బరిలోకి దింపింది. ఎన్నికలు, రాజకీయాలు, వివాదాలపై ఎప్పుడైనా మాట్లాడుకోవచ్చు. కానీ.. తెలుగువాడికి ఇప్పుడొక అవకాశం వచ్చింది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మాజీ సీఎంలు కేసీఆర్, జగన్, ఎంఐఎం అధ్యక్షుడు అక్బరుద్దీన్ ఒవైసీలకు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలను పక్కనపెట్టి సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలి”అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## ‘కవిత వ్యాఖ్యలతో అవినీతి జరిగిందనేది స్పష్టమైంది’


-మొదటిపేజీ తరువాయి

కవిత వ్యాఖ్యలతో తేటతెల్లమైంది. కాళేశ్వరంలో మామ కేసీఆర్ వాటా ఎంత..?, అల్లుడు హరీష్ రావు వాటా ఎంత? అనేది తేలాల్సి ఉంది. మీ కుటుంబ కలహాలను మాపై రుద్దడం ఏంటి?’ అని ప్రశ్నించారు. కేసిఆర్ కుటుంబ కలహాలతో కాంగ్రెస్‌కు సంబంధంలేదన్నారు మహేష్ గౌడ్.

**హరీష్ రావును టార్గెట్ చేసింది అందుకేనా..?**

మాజీ సీఎం కేసీఆర్‌పై కొందరు అగ్రనేతలు కుట్రలు చేస్తున్నారని.. వారి వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యల చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డిపై కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలను ఆయన ఖండించారు. కవిత చేసిన ఈ వ్యాఖ్యల ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని తేలిపోయిందని స్పష్టం చేశారు. కాళేశ్వరంలో తప్పు చేసింది కేసీఆరా? లేదా హరీశ్ రావా? అనేది తమకు అనవసరమన్నారు. వారి ప్రభుత్వ హయాంలోనే ఈ స్కాం జరిగిందనేది స్పష్టమైందని తెలిపారు. కవిత సైతం ఇప్పుడు అదే చెప్పారంటూ పీసీసీ చీఫ్ కుండ బద్దలు కొట్టారు. అయితే కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో మామ కేసీఆర్ వాటా ఎంత..? అల్లుడు హరీశ్ రావు వాటా ఎంత..? అనేది తేలాల్సి ఉందన్నారు. కేసీఆర్ కుటుంబంలో మూడు ముక్కలాట ఫైనల్‌కి చేరిందని ఆయన వ్యంగ్యంగా అన్నారు. అయినా.. కుటుంబ కలహాలను తమపై రుద్దడం ఏంటంటూ కవితపై ఈ సందర్భంగా ఆయన మండిపడ్డారు. ఏమీ తప్పు చేయలేదంటున్న బీఆర్ఎస్ నేతలు.. సీబీఐ అనగానే ఎందుకు జంకుతున్నారంటూ వారిని సూటిగా ప్రశ్నించారు. వారు తప్పు చేయక పోతే విచారణ ఎదుర్కోవాలని బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. మొదటి దఫా ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రిగా హరీశ్ రావు తప్పు చేస్తే.. ఆయనపై అప్పటి సీఎం కేసీఆర్ బాధ్యతగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఆ సమయంలోనే కల్వకుంట్ల కవిత సైతం ఎందుకు మాట్లాడ లేదు..? అంటూ టీపీసీసీ చీఫ్ సందేహం వ్యక్తం చేశారు. మొదట కేటీఆర్, అనంతరం కవిత అమెరికా పర్యటనకు వెళ్లి ఒక అవగాహన కదుర్చుకొని.. అంతర్గత కలహాలతో హరీష్‌రావును టార్గెట్ చేశారని పీసీసీ చీఫ్ పేర్కొన్నారు. కేసిఆర్ కుటుంబ కలహాలతో కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. బిఆర్ఎస్ పార్టీ అవినీతిని బయటపెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని గతంలో చెప్పిన కవిత.. ఆ దెయ్యాలు హరీశ్ రావు, సంతోష్ రావేనా..? ఇంకా ఎవరెవరు ఉన్నారో స్పష్టం చేయాలంటూ ఆమెను డిమాండ్ చేశారు. కవిత మాటలు నిజమా..? ఆదివారం అసెంబ్లీ మాట్లాడిన హరీశ్ రావు మాటలు నిజమా..? అనేది వారు స్పష్టం చేయాలంటూ పీసీసీ చీఫ్ మహేష్ డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు భారీ షాక్!




**హైదరాబాద్:** ‘కాళేశ్వరం పాపం హరీష్‌రావు,సంతోష్‌రావుదేనంటూ’ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. ఆ వ్యాఖ్యలతో ఎమ్మెల్సీ కవితకు బీఆర్ఎస్ శ్రేణులు షాకిచ్చారు. ఎమ్మెల్సీ కవితకు సంబంధించిన అన్నీ సోషల్ మీడియా అకౌంట్లను అన్ ఫాల్ చేస్తున్నారు. బీఆర్ఎస్ సైతం హరీష్‌రావుకు మద్దతు పలుకుతూ ‘సింహం సింగిల్‌గానే’ వస్తుందని ట్వీట్ చేయడం చర్చాంశనీయంగా మారింది. హరీష్‌రావు,సంతోష్‌రావుపై కవిత ఘాటు కామెంట్లు చేశారు. ఆ కామెంట్ల తర్వాత కొద్ది సేపటికే హరీష్‌రావుపై బీఆర్ఎస్ ట్వీట్ చేసింది. హరీష్‌రావు ఆరడుగుల బుల్లెట్టంటూ పోస్టు పెట్టింది. సింహం సింగిల్‌గానే వస్తుందంటూ ఓ వీడియోను షేర్ చేసింది. అదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ మీడియా గ్రూప్ నుంచి ఎమ్మెల్సీ కవిత పీఆర్వో నవీన్‌ను తొలగించింది. ఇప్పటి వరకు కవితకు సంబంధించి రోజువారి పార్టీ కార్యచరణను పీఆర్వో నవీన్ బీఆర్ఎస్ వాట్సాప్ గ్రూప్‌లో పోస్టు చేస్తూ వస్తున్నారు. హరీష్‌రావుపై వ్యాఖ్యల తరువాత కవిత పీఆర్వో నవీర్‌ను గ్రూప్ నుంచి బీఆర్ఎస్ పార్టీ తొలగించింది. బీఆర్ఎస్ శ్రేణులు సైతం పెద్ద ఎత్తున కవిత సోషల్ మీడియా అకౌంట్లకు అన్‌ఫాలో చెబుతున్నారు. కవిత వ్యాఖ్యలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు పార్టీ ముఖ్య నేతలు జగదీశ్వర్‌రెడ్డి,పల్లా రాజేశ్వర్‌రెడ్డి,ప్రశాంత్‌రెడ్డి ఎర్రవెల్లిలో కేసీఆర్‌తో చర్చలు జరుపుతున్నారు. వీరి భేటీలో కాళేశ్వరంపై సీబీఐ విచారణ,ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు వంటి అంశాలపై చర్చలు జరుపుతున్నారని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి.

# ‘సర్’పై నమ్మక లోపం వల్లే ఇంత పెద్ద అనిశ్చితి



**న్యూఢిల్లీ:** బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ అంశానికి సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం(సీఈసీ) ఏర్పాటు చేసిన స్పెషల్ ఇన్సిటివ్ రివిజన్(సర్)పై గందరగోళ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో సోమవారం, సెప్టెంబర్ 1వ తేదీ) సుప్రీంకోర్టులో మరోసారి విచారణ జరిగింది. ఓటర్ల ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించడానికి సీఈసీ విధించిన డెడ్‌లైన్ గడువు సెప్టెంబర్ 1 తేదీని పొడిగించాలంటూ బీహార్ రాజకీయ నాయకులు దాఖలు చేసిన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు పలు కీలక వ్యాఖ్యలు చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) ఏర్పాటు చేసిన ‘సర్’ నమ్మక లోపం వల్లే ఇంత పెద్ద అనిశ్చితి ఏర్పడిందని వ్యాఖ్యానించింది. ‘సర్’ అంశానికి సంబంధించి గందరగోళ పరిస్థితులు చక్కబడాలంటే రాజకీయం పార్టీలు తమను తాము యాక్టివేట్ చేసుకుని సమస్య పరిష్కారం దిశగా అడుగులు వేయాలని సూచించింది. అభ్యర్థనలు, ఫిర్యాదులకు డెడ్‌లైన్ అనేది అవసరం లేదని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా అభిప్రాయపడింది. అభ్యర్థనలకు సెప్టెంబర్1 వ తేదీ చివరి తేదీగా ఉన్నప్పటికీ క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, దిద్దుబాట్లను దాఖలు చేయడం వంటి అంశాలకు సంబంధించి ఈసీ నిర్దేశించిన డెడ్‌లైన్ ముగింపు తేదీ తర్వాత కూడా పరిగణలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు తమ ఉత్తర్వులో పేర్కొంది. ఇందుకోసం ప్రత్యేకంగా డెడ్‌లైన్ పొడిగింపు తేదీ అంటూ ఏమీ అవసరం లేదని తెలిపింది. ఫలితంగా అభ్యంతరాలను యథావిధిగా స్వీకరిస్తామని కోర్టుకు ఈసీ హామీ ఇచ్చింది. నామినేషన్ చివరి తేదీ వరకూ కూడా అభ్యంతరాలను స్వీకరిస్తామని సుప్రీంకోర్టుకు సీఈసీ తెలిపింది. అదే సమయంలో పారా లీగల్ వాలంటీర్లను నియమించాలని బీహార్ లీగల్ సర్వీసెస్ అథారిటీకి కోర్టు ఆదేశించింది. ఓటర్లకు సహాయం చేసే క్రమంలో పారా లీగల్ వాలంటీర్లను నియమించడమే సరైనదిగా సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. పారా లీగల్ వాలంటీర్లు ఇచ్చే రిపోర్ట్‌ను జిల్లా స్థాయి జడ్జిలు సమీక్షించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఫిర్యాదులకు ఆధార్‌ను ఐడెంటిటీ ప్రూఫ్‌గా ఉపయోగించవచ్చుని, కానీ అది పౌరసత్వం నిర్ధారణకు కాదని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇకాగా, బీహార్‌లో ‘సర్’ తొలగించిన 65లక్షల ఓట్లతో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం హీటెక్కింది. దీన్ని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం కుట్రగా అభివర్ణించింది. ఇది ఎన్నికల కమిషన్‌తో కలిసి కేంద్రం చేస్తున్న ఓట్ చోరీ అంశంగా ఆరోపణలు చేస్తోంది. ఈ క్రమంలోనే ఓట్ అధికార్ యాత్ర పేరుతో ఇప్పటికే బీహార్‌లో రాహుల్ గాంధీ యాత్ర చేశారు. మరొకసారి ఇదే అంశానికి సంబంధించి ఇండియా కూటమి పెద్ద ఎత్తున నిరసనకు సిద్ధమైంది. నేడు ఓట్ అధికార్ యాత్ర పాట్నాలో ప్రారంభమైంది. ‘సర్’లో ఎన్నో అవకతవకలు ఉన్నాయని, దానిని తిరిగి నిర్వహించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది.

# గ్లోబల్ గవర్నెన్స్ ప్రతిపాదన చేసిన చైనా అధ్యక్షుడు.. మద్దతు తెలిపిన పుతిన్




తియాంజిన్: షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ మాట్లాడారు. గ్లోబల్ గవర్నెన్స్ ఇన్సియేటివ్ కోసం ఆయన ప్రతిపాదన చేశారు. చైనాలోని తియాంజిన్‌లో ఎస్‌సీవో సమావేశాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా పరిపాలనా వ్యవస్థను సమాంతరంగా చేసేందుకు అన్ని దేశాలతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిన్‌పింగ్ తెలిపారు. మానవత్వ భవిష్యత్తు కోసం ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు ఆయన చెప్పారు. జీజీఐ ప్రతిపాదన కోసం ఆయన అయిదు సూత్రాలను తెలిపారు. సార్వభౌమ సమానత్వం కోసం కట్టుబడి ఉండాలన్నారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. బహుళ జాతీయ వాతాన్ని అనుసరించాలన్నారు. ప్రజా కేంద్ర వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. వాస్తవమైన చర్యలను తీసుకోవడంపై ఫోకస్ పెట్టాలని జీ జిన్‌పింగ్ అన్నారు. గ్లోబల్ గవర్నెన్స్ అంశంలో చైనా చేసిన ప్రతిపాదనకు రష్యా మద్దతు తెలిపింది. పక్షపాతం లేనటువంటి ప్రపంచ సుపరిపాలనా వ్యవస్థను రూపొందించే అంశంలో చైనాకు అండగా నిలవనున్నట్లు రష్యా చెప్పింది. ఈ ప్రయత్నంలో చైనాకు సహకరించనున్నట్లు పుతిన్ తెలిపారు. ఎస్‌సీవో సమావేశాలకు ప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరయ్యారని, దీని ఆధారంగా అందరికీ నిజమైన ఆసక్తి ఉన్నట్లు అర్థమవుతోందని పుతిన్ పేర్కొన్నారు. 2001లో ఎస్‌సీవో ఏర్పాటు తర్వాత యురేసియన్ దేశాల్లో శాంతి, సామరస్యం వెల్లువిరిసిందన్నారు. గ్లోబల్ గవర్నెన్స్ వ్యవస్థ ఏర్పాటులో ఎస్‌సీవో ముఖ్య భూమిక పోషిస్తుందని ఆశిస్తున్నట్లు పుతిన్

# అమెరికా సుంకాల వేళ.. దేశ చమురు దిగుమతుల్లో రష్యాదే అగ్రవాటా




**ఇంటర్నెట్ డెస్క్:** రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కారణంగా చూపుతూ భారత్‌పై అమెరికా సుంకాలు విధించింది. అయినప్పటికీ.. రష్యా నుంచి చమురు దిగుమతులు కొనసాగుతున్నాయి. జులైలో భారత మొత్తం చమురు దిగుమతుల్లో 31.4 శాతం వాటాతో రష్యా అగ్రస్థానంలో నిలిచింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. మాస్కో రూ.31,775 కోట్ల మేర చమురు అమ్మకాలు నమోదు నమోదు చేసింది. ఇరాక్ (17.2 శాతం), సౌదీ అరేబియా (16.1), యూఏఈ (11.8), అమెరికా (8.9)లు టాప్-5లో నిలిచాయి. ఉక్రెయిన్‌పై యుద్ధంలో నేపథ్యంలో రష్యాపై పాశ్చాత్య దేశాలు ఆంక్షలు విధించాయి. దీంతో చమురుపై మాస్కో రాయితీ ఇవ్వడంతో భారత్ సహా పలు దేశాలు ఆ దిశగా అడుగులు వేశాయి. అప్పటివరకు రష్యా నుంచి భారత్ చమురు దిగుమతి ఒక శాతంగా ఉండగా.. ప్రస్తుతం అది 30 శాతం దాటింది. దీంతో భారత్ చర్యలను ట్రంప్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తక్కువ ధరకు చమురు కొనుగోలు చేస్తూ.. శుద్ధి చేసిన ఇంధనాన్ని ఎగుమతి చేయడం ద్వారా భారత్ లాభాలు పొందుతోందంటూ ఆరోపణలు చేస్తున్నారు. రష్యా నుంచి అత్యధికంగా చమురు కొనుగోలు చేస్తున్న వాటిలో భారత ప్రభుత్వరంగ సంస్థలైన ఐవోసీ, బీపీసీఎల్ ఉండగా.. ఆ తర్వాత స్థానాల్లో రిలయన్స్, నయారా ఎనర్జీ ఉన్నాయి. 150 కోట్ల మంది చమురు అవసరాలకు తమకు చౌక ఇంధనం ముఖ్యమని భారత ప్రభుత్వం చెబుతూనే ఉంది. మరోవైపు.. రష్యా చమురు కొనుగోలుతో భారత్‌కు ఊహించినంత లాభాలు రావడం లేదని, ఏడాదికి కేవలం 2.5 బిలియన్ల డాలర్ల మేర ప్రయోజనం ఉండొచ్చని సీఎల్ఎస్ఏ బ్రోకేజ్ సంస్థ ఇటీవల అంచనా వేసింది.

## ఇప్పటికే అణుబాంబు పేల్చాం.. త్వరలో హైడ్రోజన్ బాంబు పేలుస్తాం



**న్యూ ఢిల్లీ :** ఓట్ల చోరీ కి సంబంధించి తాము ఇప్పటికే అణు బాంబు పేల్చామని, త్వరలోనే మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ్‌లో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, రాయ్‌బరేలీ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. ఆ తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారని చెప్పారు. ‘ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా పట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.‘రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది. అందుకు మేం అనుమతించబోం. బీజేపీని అడ్డుకునేందుకే ఈ యాత్ర నిర్వహించాం. దీనికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. మహారాష్ట్రలో, కర్ణాటకలో ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలతో సహా చూపించాం. ఓట్ల చోరీ అంటే.. హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అన్నట్లే. ఈ వ్యవహారంలో త్వరలోనే హైడ్రోజన్ బాంబు పేలుస్తాం’ అని రాహుల్ గాంధీ అన్నారు. అయితే ‘ఓటరు అధికార్ యాత్ర’ ముగింపు సందర్భంగా ఇండియా కూటమి నేతలు పట్నాలో నిర్వహించిన ‘గాంధీ సే అంబేడ్కర్’ మార్చ్‌ను పోలీసులు మార్గమధ్యలో అడ్డుకున్నారు. దాంతో నేతలు అక్కడే ప్రసంగించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఓట్ల చోరీ ద్వారా గెలవడానికి యత్ని స్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపిం చారు. ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఓడిపోతుందని జోస్యం చెప్పారు.బీహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగను న్నాయి. ఈ క్రమంలో రాహుల్ గాంధీ ‘ఓటరు అధికార్ యాత్ర’ చేపట్టారు. ఆగస్టు 17న ససారాంలో మొదలైన ఈ యాత్ర 25 జిల్లాల్లోని 110 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1,300 కిలోమీటర్ల మేర కొనసాగింది. బీహార్‌లో ఓటర్ల జాబితా ‘ప్రత్యేక సమగ్ర సవరణ’ ప్రక్రియ మొదలుకొని మహిళా సమస్యలు, రైతు సమస్యలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పారిశ్రామికాభివృద్ధి వంటి అంశాలను లేవనెత్తుతూ రాహుల్‌గాంధీ స్థానికులకు చేరువయ్యే ప్రయత్నం చేశారు.

## రష్యా చమురు కొనుగోళ్లు నిబంధనల ఉల్లంఘన కాదు




**ఇంటర్నెట్‌డెస్క్:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడంలో భారత్ ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదని కేంద్ర పెట్రోలియం శాఖా మంత్రి హర్దీప్‌సింగ్ పూరి తేల్చిచెప్పారు. ఆయన ది హిందూ పత్రికకు రాసిన వ్యాసంలో సోమవారం ఈ విషయాన్ని వెల్లడించారు. భారత్ అన్ని అంతర్జాతీయ నిబంధనలను పూర్తిగా గౌరవించడం వల్లే చమరు బ్యారెల్ ధర 200 డాలర్లకు చేరకుండా చూసిందని పేర్కొన్నారు. కొందరు విమర్శకులు రష్యా చమురుకు భారత్ లాండ్రోమ్యాట్‌గా మారిందని విమర్శిస్తున్నారని.. అసలు అవి వాస్తవానికి ఏమాత్రం దగ్గరగా లేవని చెప్పారు. రష్యా నుంచి భారత్ దిగుమతి చేసుకొనే చమురు రేట్లు జీ-7 దేశాలు విధించిన ప్రైస్ క్యాప్‌కు అనుకూలంగా ఉన్నాయని పురి గుర్తు చేశారు. ఈ వ్యూహాన్ని జీ-7 దేశాలు రష్యా ఆదాయాన్ని నియంత్రించడం కోసం అమల్లోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ప్రపంచ చమురుధరలను స్థిరకరించే యంత్రాంగంగా భారత్ పని చేస్తోంది. ప్రస్తుతం న్యూఢిల్లీ చమురు దిగుమతుల్లో రష్యా వాటా 37శాతంగా ఉంది. అమెరికా ఆంక్షలకు ఏమాత్రం భయపడకుండా రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ కొనసాగిస్తోంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య సలహాదారు ఇటీవల మాట్లాడుతూ “క్రెమ్లిన్‌కు భారత్ లాండ్రోమ్యాట్ వలే పనిచేస్తోంది. మీకు తెలుసా.. ఓ వర్గం లబ్ధి పొందేందుకు భారత ప్రజలను పణంగా పెడుతోంది. మనం దానిని అడ్డుకోవాలి. అది ఉక్రెయిన్ వాసులను చంపుతోంది. మనం (అమెరికన్లు) చెల్లింపుదారులుగా ఏం చేయాలో అది చేయాలి. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అధినేత అయిన మోదీ ఓ గొప్ప నాయకుడు. కానీ, పుతిన్, జిన్‌పింగ్‌తో ఎందుకు అంటకాగుతున్నారో నాకు అర్థం కావడంలేదు” అంటూ పరుష వ్యాఖ్యలు చేశారు. అంతకు ముందు అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ కూడా భారత్‌లోని సంపన్న కుటుంబాలు మాత్రమే రష్యా చమురుతో లబ్ధిపొందుతున్నాయని అపరిపక్వ వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో హర్దీప్‌సింగ్ పురి స్పందన వెలువడటం గమనార్హం.

## అఫ్గాన్‌ను అన్ని రకాలుగా ఆదుకుంటాం



**ఇంటర్నెట్ డెస్క్:** అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించంతో వందలమంది ప్రజలు ప్రాణాలు కోల్పోవడంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విపత్తులో కుటుంబసభ్యులను, సన్నిహితులను కోల్పోయిన వారికి తగిన శక్తినివ్వాలని.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. భూకంపం ధాటికి నష్టపోయిన అఫ్గాన్‌కు అన్ని రకాల మనవతా సాయం అందించి.. ఆ దేశాన్ని ఆదుకునేందుకు భారత్ సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రతతో అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. ఈ ఘోర విపత్తు కారణంగా 800 మందికి పైగా మరణించినట్లు ఆ దేశ అధికారిక మీడియా సంస్థ రేడియో టెలివిజన్ అఫ్గానిస్థాన్ వెల్లడించింది. మరో 2500 మంది వరకు గాయపడినట్లు తెలిపింది. ఆదివారం అర్ధరాత్రి 11.47 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించినట్లు అధికారులు తెలిపారు. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని వార్దక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్ఫారీ పేర్కొన్నారు. బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉందని.. అసమర్థ తాలిబన్ ప్రభుత్వం సహాయ కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. ఈ సమయంలో అంతర్జాతీయ సమాజం, మానవతా సంస్థలు సత్వరమే స్పందించి బాధితులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## షాంపూలు, హైబ్రిడ్ కార్లు, ఎలక్ట్రానిక్స్‌పై తగ్గనున్న జీఎస్టీ !




**న్యూఢిల్లీ:** కొన్ని ఉత్పత్తులపై జీఎస్టీ తగ్గించే ఆలోచనల్లో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది. సుమారు 175 ఉత్పత్తులపై పది శాతం పన్ను తగ్గించే అవకాశం ఉన్నది. షాంపూలు, హైబ్రిడ్ కార్లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్‌పై ట్యాక్స్‌ను తగ్గించనున్నారు. టాల్కమ్ పౌడర్, టూత్‌పేస్ట్, షాంపూలపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించనున్నారు. దీంతో హిందుస్తాన్ యునీలివర్, గోద్రేజ్ కంపెనీ ఉత్పత్తులపై సేల్స్ పెరగనున్నాయి. ఏసీలు, టీవీల్లాంటి ఎలక్ట్రానిక్ కన్స్యూమర్ ఉత్పత్తులపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అక్టోబర్‌లో దివాళీ షాపింగ్ సీజన్ సమయంలో ఈ కొత్త జీఎస్టీ రేట్లు అమలులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. శాంసంగ్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్, సోనీ కంపెనీ ఉత్పత్తుల సేల్స్‌పై ప్రభావం పడనున్నది. పెట్రోల్ హైబ్రిడ్ కార్లపై పన్ను శాతాన్ని 28 నుంచి 18కి తగ్గించే అవకాశాలు ఉన్నాయి. ఇదొకరకంగా టొయోటా, మారుతీ సుజుకీ కంపెనీలకు శుభసూచకమే. తమ పెట్రోల్ కార్లు క్లీన్ అని , పన్ను తగ్గించాలని చాన్నాళ్లుగా ఆ కంపెనీలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. సెప్టెంబర్ 3,4 తేదీల్లో జరిగే జీఎస్టీ మండలి సమావేశాల్లో ఏయే ఉత్పత్తులపై పన్ను తగ్గే విషయం తెలవనున్నది. జీఎస్టీలో భారీగా సంస్కరణలు ఉండనున్నట్లు ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని మోదీ పేర్కొన్న విషయం తెలిసిందే.





# మంచు విష్ణు ఓటీటీకి టైం ఫిక్స్.. ఎప్పటి నుండి స్ట్రీమింగ్ అంటే..!

మంచు విష్ణు ప్రధాన పాత్రలో మైథలాజికల్ నేపథ్యంలో తెరకెక్కిన భారీ చిత్రం 'కన్నప్ప' థియేటర్లలో మంచి విజయాన్ని నమోదు చేసింది. పాన్-ఇండియా స్థాయిలో రూపొందిన ఈ సినిమాను ఐదు భాషల్లో విడుదల చేశారు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళంలో విడుదలైన ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. బాలీవుడ్‌కి చెందిన ప్రముఖ దర్శకుడు అయిన ముఖేష్, 'మహాభారతం' సీరీస్‌తో మంచి గుర్తింపు పొందారు. ఇక ఈ చిత్రానికి మోహన్ బాబు నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. ఈ చిత్రంలో గెస్ట్ రోల్స్ లో మోహన్ బాబు, శివబాలాజీ, ప్రభాస్ (రుద్రుడిగా), అక్షయ్ కుమార్ (శివుడిగా), కాజల్ అగర్వాల్ (పార్వతిగా), మోహన్‌లాల్, శివరాజ్ కుమార్, శరత్ కుమార్, ప్రీతి ముకుందన్,మధుబాల,బ్రహ్మానందం, రఘుబాబు తదితరులు నటించారు. సినిమా అధిక భాగం న్యూజిలాండ్‌లో చిత్రీకరించబడింది. అనేక వాయిదాల తర్వాత చివరకు జూన్ 27న థియేటర్లలో విడుదలైంది. ఓటీటీ రిలీజ్ కోసం ఆతృతగా ఎదురు చూస్తున్న అభిమానులకి గుడ్ న్యూస్ చెప్పారు మేకర్స్. సెప్టెంబర్ 4 నుండి అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ మూవీ స్ట్రీమింగ్ కానుంది. కన్నప్ప సినిమా థియేటర్లలో ఓ మోస్తరు విజయం సాధించింది. అయితే ఈ సినిమా ఓటీటీ విడుదలపై ఎలాంటి అధికారిక సమాచారం లేదు. సాధారణంగా సినిమా విడుదలై 7-8 వారాల వ్యవధిలో ఓటీటీలోకి వచ్చేస్తుంది. అయితే కన్నప్ప విడుదలై దాదాపు 10 వారాలు గడుస్తున్నా ఓటీటీ రిలీజ్‌పై క్లారిటీ రాలేదు.ఎట్టకేలకి ఈ రోజు మేకర్స్ ప్రకటించారు. ఇక ఈ మూవీని థియేటర్స్‌లో మిస్ అయిన వారు ఓటీటీలో చూసి ఎంజాయ్ చేయవచ్చు. ముఖ్యంగా ప్రభాస్ కోసం ఈ మూవీని ఎక్కువగా చూసే ఛాన్స్ ఉంది.



# నీతో అద్భుతమైన జ్ఞాపకాలు.. ఇక గుడ్ బై

విక్టరీ వెంకటేశ్ ఎమోషనల్ అయ్యాడు. తన పెంపుడు శునకం గూగుల్ చనిపోవడంతో బాధపడుతూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు. దానితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నాడు. ఇక వీడ్కోలు అని రాసుకొచ్చాడు. 'మా ప్రియమైన గూగుల్. గత 12 ఏళ్లుగా మా జీవితాల్లో నువ్వు భాగమయ్యావు. ఎంతో ప్రేమని పంచావు. అందమైన జ్ఞాపకాలని ఇచ్చావు. నువ్వే మా సన్‌షైన్. ఇక నీకు వీడ్కోలు. నువ్వు లేని శూన్యత మాటల్లో వర్ణించలేనిది. నేను నిన్ను ఎప్పటికీ మిస్ అవుతూనే ఉంటాను డియర్ ఫ్రెండ్' అని వెంకటేశ్ తన ఇన్ స్టాలో పోస్ట్ పెట్టాడు. దీనికి నటి ఖుష్బూ కూడా కామెంట్ చేసింది. ఓం శాంతి అని రాసుకొచ్చింది. వెంకటేశ్ సినిమాల విషయానికొస్తే ఈ ఏడాది సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం' అనే సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించాడు. రీసెంట్‌గానే త్రివిక్రమ్‌తో మూవీ చేయబోతున్నట్లు ప్రకటించాడు. ఇది కూడా కుటుంబ కథా చిత్రం అని తెలుస్తోంది. త్వరలో షూటింగ్ మొదలుకానుంది. వచ్చే ఏడాది వేసవిలో ఈ సినిమాని థియేటర్లలో రిలీజ్ చేయబోతున్నారు.



# ఆర్జీవీతో డ్యాన్స్ చేయించిన జగపతి బాబు



టాలీవుడ్ సీనియర్ హీరో జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న జీ తెలుగు రియాలిటీ టాక్ షో జయమ్ము నిశ్చయమ్మురా శ్రోతలను ఎంతగానో అలరిస్తోంది. ప్రతి వారం ప్రత్యేక అతిథులతో వినోదాన్ని పంచే ఈ షోకు తాజా ఎపిసోడ్ మరింత స్పెషల్‌గా మారింది. ఈ వారం గెస్టులుగా సెన్సేషనల్ డైరెక్టర్లు రామ్ గోపాల్ వర్మ (ఆర్జీవీ), సందీప్ రెడ్డి వంగా హాజరై షోకు హైలైట్‌గా మారనున్నారు. ఇద్దరూ సినిమాల పరంగా ఎంత విభిన్నమైన శైలిలో ఉన్నా ఒకే స్టేజ్‌పై కలిసినప్పుడు మాత్రం నవ్వులు, సరదా, కాస్త ఫైర్‌తో ప్రేక్షకులని అలరిస్తుంటారు. తాజాగా షోకి సంబంధించిన ప్రోమో విడుదల కాగా, ఇందులో ఇద్దరూ కలిసి చేసిన చిలిపితనం, జోక్స్, బోల్డ్ కామెంట్లు వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా సందీప్ వంగా "ఆర్జీవీ నా ఫేవరెట్ డైరెక్టర్" అని కొన్నిసార్లు చెప్పిన నేపథ్యంలో, వీరిద్దరూ కలిసి మాట్లాడిన అంశాలు ఆసక్తికరంగా మారాయి. ఆర్జీవిని సైతాన్ అని జగపతి బాబు అనడం, డెవిల్-యానిమల్ పక్క పక్కనే ఉంటే ఎంత ముద్దుగో ఉందో అని చెప్పడం ప్రోమోకి హైలైట్‌గా మారాయి.మరోవైపు ప్రోమో మొదట్లో ఆర్జీవి డ్యాన్స్ వేయడం కూడా షోకి హైలైట్. మొత్తానికి ఈ ఎపిసోడ్ మాత్రం ప్రేక్షకులకి ఫుల్ ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈ మాస్ కాంబినేషన్ ఎపిసోడ్‌ను సెప్టెంబర్ 7, ఆదివారం రాత్రి 9 గంటలకు జీ తెలుగులో ప్రసారం చేయనున్నారు. ప్రోమో చూసినవాళ్లు మాత్రం .. "ఫుల్ ఎపిసోడ్ ఎప్పుడొస్తుందా?" అంటూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.